www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY



**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com



సంపుటి : 31 సంచిక : 364 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Friday, April, 17, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00


# డీలిమిటేషన్‌పై... బిగ్ ఫైట్..



- పార్లమెంటులో అధికార, ప్రతిపక్షాల బలాబలాలు
- బిల్లు ఆమోదానికి సభలో ప్రభుత్వానికి కీలకంగా మారిన మద్దతు
- జనాభా ప్రాతిపదికన చేస్తే సీట్లు తగ్గుతాయని దక్షిణాది రాష్ట్రాల ఆందోళన..

**న్యూఢిల్లీ, ఏప్రిల్,16:** పార్లమెంటులో నియోజకవర్గాల పునర్విభజన(డీలి మిటేషన్) బిల్లును ప్రవేశపెట్టిన మోదీ సర్కార్‌కు ప్రతిపక్షాల నుంచి గట్టి సవాల్ ఎదురుకా నుంది. ఈ బిల్లు ఆమోదం పొందాలంటే అధికార, విపక్షాల మధ్య బలాబలాల ప్రదర్శన అనివార్యంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రాజ్య సభలో ప్రభుత్వానికి ఉన్న సంఖ్యాబలం, మిత్ర పక్షాల మద్దతు ఇప్పుడు కీలకంగా మారాయి. జనాభాను ప్రాతిపదికగా తీసుకుని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఇండియా కూటమి సహా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి... దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాల లోక్‌సభ స్థానాలు పెరిగి, దక్షిణాది సీట్లు తగ్గుతాయని, ఇదిసమాఖ్య స్ఫూర్తికి విఘాతమని వారు వాదిస్తున్నారు. అయితే, దేశవ్యా ప్తంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగినందున, ప్రజలకు మెరుగైన ప్రాతినిధ్యం కల్పించాలంటేలో క్సభ స్థానాల సంఖ్యను పెంచడం తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అంతేకాకుండా, 202 3లో పార్లమెంటు ఆమోదించిన 'నారీ శక్తి వందన్ అధినియం'(మహిళా రిజర్వేషన్‌చట్టం) అమలు కావాలంటే, ముందుగా డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. ఈ ప్రక్రియ జరగకుండా మహిళ లకు 33% రిజర్వేషన్లు కేటాయించడం సాధ్యంకాదు. ఈనేపథ్యంలో, ఈరోజు నుంచి ప్రారం భమైన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు వాడివేడిగా జరగడంఖాయంగా కనిపిస్తోంది.

## షా వర్సెస్ కేసీ వేణుగోపాల్

# మహిళా బిల్లుపై.. మాటల యుద్ధం..!



లోక్ సభ ముందుకు వచ్చిన మూడు కీలక బిల్లులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్,16:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల వేదికగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొద లైంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేయగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాదానికి ధీటుగా బదులిచ్చారు. సభలో బిల్లులు ప్రవేశపెట్టిన అనంతరం స్పీకర్ ఓం బిర్లా సమక్షంలో ఈ ఆసక్తికర చర్చ చోటుచేసుకుంది. బిల్లులపై చర్చా సమయంలో కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యంపై ఆయన నిలదీస్తూ, "2024 లోనే ఈ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదు?" అని ప్రశ్నించారు. తాము 2023లోనే ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అప్పట్లో ప్రభుత్వం ఎందు కు ముందడుగు వేయలేదని ఆక్షేపించారు. అన్ని బిల్లులపై సభ్యు లకు పూర్తి స్థాయిలో మాట్లాడే అవకాశం కల్పించాలని స్పీకర్‌ను కోరారు. కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెం టనేజోక్యం చేసుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు

# శుభవార్త..

### రెండు కొత్త రైళ్లు ప్రకటించిన రైల్వే



**హైదరాబాద్,ఏప్రిల్,16:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రయాణించే రైల్వే ప్రయాణికులకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ శుభవార్త అందించిం ది. ప్రయాణికుల రద్దీ, అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు కొత్త వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే నడుస్తున్న కొన్ని ప్రత్యేక రైళ్లను క్రమబద్ధీకరించడంతో పాటు మరికొన్ని రైళ్ల సేవలను పొడిగించింది. దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన వివరాల ప్రకారం చర్లపల్లి–నర్సాపురం–చర్లపల్లి (17061/17062) వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కొత్తగా ప్రకటించారు. ఇది ఇప్పటివరకు నడుస్తున్న ప్రత్యేక రైలుస్థానంలో రెగ్యులర్ సర్వీసుగా నడుస్తుంది.


## నియోజకవర్గాల బిల్లుపై భగ్గుమన్న స్టాలిన్..

# నడిరోడ్డుపై కాపీల దహనం

కేంద్రం బిల్లుకు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం నిరసన



కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్వి భజన బిల్లుపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నమక్కల్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన బిల్లు కాపీని స్వయంగా దహనం చేసితన వ్యతిరేకతను బలంగా చాటారు. ఈ బిల్లును 'నల్లచట్టం'గా అభివర్ణించిన ఆయన, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిరసనలో భాగంగా, తమిళనా డులోని ఇళ్లు, బహిరంగప్రదేశాల్లో నల్ల జెండాలు ఎగురవే యాలని స్టాలిన్ కోరారు. చెన్నై గోపాలపురంలోని దివంగత మాజీ సీఎం కరుణానిధి నివాసంపై మొదటి నల్లజెండాను ఎగురవేసి ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.



## ఆధిపత్యం కోసం చూస్తే

# క్షిపణితో దాడి చేస్తాం

### - ఇరాన్ హెచ్చరిక

హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రయత్నిస్తోందన్న ఇరాన్

మేం క్షిపణి దాడి చేస్తే అమెరికా నౌకలు ధ్వంసమవుతాయని హెచ్చరిక

మేం దాడి చేస్తే అమెరికా బలగాల ప్రాణాలు కూడా పోవచ్చని వ్యాఖ్య..

**న్యూఢిల్లీ,ఏప్రిల్,16:** హర్మూజ్ జలసంధితో పాటు ఇరాన్ నౌకాశ్రయాల వద్ద పెద్ద ఎత్తున సైనికులను మోహరించిన అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరిక చేసింది. హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రయత్నాలు చేస్తే తమ తొలి క్షిపణికే ఆ దేశానికి చెందిన నౌకలు మునిగిపోతాయని హెచ్చరించింది. ఇరాన్‌కు వెళ్లే, ఇరాన్ నుంచి వెలుపలకు వచ్చే నౌకలను అడ్డుకుంటున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ సైనిక సలహాదారు మెహ్‌సేన్ రెజాయి అమెరికాకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్‌కు ట్రంప్ రక్షణంగా ఉండాలనుకుంటున్నారని, కానీ అమెరికా వంటి శక్తిమంతమైన సైన్యం చేయాల్సిన పని ఇదేనా? అని ప్రశ్నించారు. జలసంధిపై ఆధిపత్యం చేయాలని చూస్తే ఇరాన్ తొలి క్షిపణి దాడి అమెరికా పైకే ఉంటుందని అన్నారు. మా క్షిపణులు కచ్చితమైన దాడులు చేసి మీ నౌకలను ధ్వంసం చేయగలవని హెచ్చరించారు.


## మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు

# ప్రమాదం

### 8 మంది మృతి

మృతులంతా కర్ణాటకకు చెందిన యాత్రికులుగా గుర్తింపు

ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన



**మంత్రాలయం,ఏప్రిల్,16:** గురువారం తెల్లవారుజామున మంత్రాల యం మండలం చిలకలడోన సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. శ్రీ రాఘవేం ద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు కర్ణాటకలోని చిక్‌మంగళూరు నుంచి యాత్రికులతో వస్తున్న బొలెరో వాహనం, ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మరణించగా, మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. దీంతో మృతుల సంఖ్య 8కి చేరింది. మృతుల్లో ఐదుగురు మహిళలు, ఒక బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే క్షతగాత్రు లను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నా రు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్, బొలెరో డ్రైవర్ నిద్రమత్తులో ఉండటమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నట్లు తెలిపారు.





## మహిళలతో పాటు మగవాళ్లకూ

# తప్పని వేధింపులు..

### టీసీఎస్ లో దారుణాలు...

**ముంబయి, ఏప్రిల్,16:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులు, మతమార్పిడి ప్రయత్నాలకు సంబంధించిన వ్యవహారంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు తమ అధికారాన్ని ఉపయోగిం చుకుని మహిళా ఉద్యోగులను మాత్రమే కాదు, పురుష ఉద్యోగులను కూడా మానసికంగా హింసించారని, బలవంతపు మత మార్పిడులకు ఒత్తిడి చేశారని బయటపడింది. తాజాగా ఒక పురుష ఉద్యోగి తనకు ఎదురైన భయంకరమైన అనుభవాలను బయటపెట్టారు. తనతో బలవంతంగా 'స్కల్ క్యాప్' (టోపీ) ధరింపజేసి, నమాజ్ చేయించారని ఆయనఆరోపించారు. అంతటితో ఆగకుండా, నిందితుల్లో ఒకరు తన వ్యక్తిగత జీవితంపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ 'పిల్లలు కావాలంటే నీ భార్యను నా దగ్గరకు పంపు' అని అన్నట్లు పేర్కొన్నారు. తన టీమ్ లీడర్లు తనతో బలవంతంగా నమాజ్ చేయించారని, కల్మా చదివించారని, స్కల్ క్యాప్ ధరింపజేశారని ఆబాధితుడు ఓమీడియా సంస్థతో పేర్కొన్నారు. వైద్య చికిత్సపొందుతున్నప్పటికీ తన భార్యకు పిల్లలు కలగడంలేదన్నవిషయంపై నిందితులు ఎగతాళిచేస్తూ, అత్యంత దారుణమైన మరియు అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ఆ వేదన వ్యక్తం చేశారు.


## తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే

# ప్రజలు రోడ్లపైకి వస్తారు: కవిత

డీలిమిటేషన్ లో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలన్న కవిత

రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం సరికాదని వ్యాఖ్య...



**హైదరాబాద్,ఏప్రిల్,16:** తెలంగాణ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులపై ఆమె తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో భాగంగా తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణకు ఉన్న 3.13 శాతం ప్రాతినిధ్యాన్ని బేస్‌లైన్‌గా పరిగణించాలని, పునర్విభజన తర్వాత కూడా ఈ శాతం తగ్గకుండా చూడాలని కవిత డిమాండ్ చేశారు.

# సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

## -ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు అవగాహన-హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ నివారణ-అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు-ఎర్రవల్లి మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజా దర్బార్): సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. 99 రోజుల కార్యక్ర మాల్లో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వ హించిన ప్రజా పాలన ప్రగతి ప్రణా ళిక మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్ర తినిధులకు అవగాహన కల్పించ డం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామ న్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహించ దంజరుగుతుందన్నారు. హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ ను నివారించవచ్చని 14 ఏళ్ల అమ్మాయిల అందరికీ వ్యా క్సిన్ వేయడం జరుగుతుం దన్నా రు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి తర్వాత విడతలో మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా అంగ న్వాడీ కేంద్రాల చిన్నారులు, గర్భిణీ లకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నందున వినియోగించు కోవాలన్నారు. సర్పంచులు తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్వా డీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తుంటే అక్కడి పని తీరు మెరుగుపడుతుందన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందర గానే ఇవ్వడం జరుగుతుందని నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు వేస్తే లాభసాటిగా ఉంటుం దని, యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతు బీమా తో పాటు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ను అర్హులైన వారందరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అర్రైవ్, అలైవ్ వారో త్సవాల్లో రహదారి భద్రతపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాహనదారులు కూడా నిబం ధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం







చేయాలని సూచిం చారు. ప్రస్తుతం ఎండలు ఎక్కు వగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సం దర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రా సన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, సంక్షే మ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను జిల్లా కలెక్ట ర్ పరిశీలించారు. అంత కుముందు ఎర్రవల్లి మండల వివిధ శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షే మ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడిం చారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్య లను గురించి కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావే శంలో ఎర్రవల్లి మండల ప్రత్యేక అధికారి సుషిత, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో మహేష్, సర్పంచ్ అనిత, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జాతియ స్థాయిలో మెరిసిన అల్ఫోర్స్ సీబీఎస్ఈ విద్యార్థులు







ప్రజాదర్బార్, కరీంనగర్ : విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ ప్రాంగణంలో సీబీఎస్ఇ ఫలితాల్లో సంచలనాత్మక ఫలితాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి విద్యార్థుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ఫోన్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి ప్రణాళికలతో మరియు అత్యుత్తమ బోధన సిబ్బందితో బోధన అందిసన్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ప్రకటించిన సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు 103 మంది విద్యార్థులు 500 మార్కులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని హర్షం వ్యక్తం చేశారు. సానీక-494, ఆదిత్య-492, ఎం.శ్రీహిత, ఏ.హర్ష ఒ ఏ.శ్రీనిత 490 మార్కులు, కే.ఓం కార్తికేయ, కె.అస్మిత ఒ కే.అభిజ్ఞ 488 మార్కులు, ఏ.స్వరవిస్తృతి 487 మార్కులు, ఎం.శ్రీగౌరీ 486 మార్కులు, కె.వర్ధిని 485 మార్కులు, ఉదయశ్రీ, వి. అభిరామ్ - 484, కే.మోక్స్, జి. సాయి సుశేన్, ఈ ప్రమేష్ రెడ్డి -483 మార్కులు సాధించారని మరియు విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభించిన నాటినుండి అల్ఫోర్స్ సీబీఎస్ఇ పై చేయి సాధిస్తుందని ఘనవిజయాలను సాధించుటకై తోడ్పాటు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయస్థాయిలో మెరిసిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపి పుష్పగుచ్చాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేసి జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సి. బి. యస్. ఈ. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పారమిత విద్యార్థుల ప్రభంజనం.



ప్రజాదర్బార్, కరీంనగర్ : సెంట్రల్ బోర్డు సి.బి.ఎస్.ఈ విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఫలితాలలో ఆప్షనల్ సబ్జెక్టులు కాకుండా,మెయిన్ సబ్జెక్టులలో 500 మార్కులకు 492 మార్కులతో చెన్న శ్రీశాంత్ జిల్లా లో మొదటి స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గోపికృష్ణ తెలిపారు.. ఈ ఫలితాల్లో మొత్తం 347 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 100% ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిశీచారని వీరిలో యం. శ్రీ వర్షిణి 487, కె. అగస్త్య 486, యం. పంజ్వాని 485, గంప సహస్ర 485, యం. రాహుల్ 485 , సి. హెచ్. వెంకట మోక్షిత్ 485, దియా బుల్డాక్ 483 , యం. సాయి అక్షర 481, యం. డి. అబ్దుల్ అరహాన్ లతీఫ్ 481, పి. రిధి 480 సాదించగా , సబ్జెక్టుల వారీగా 100 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు గణితం లో 3, ఆంగ్లం లో 2, తెలుగు లో 17 , సామాన్య శాస్త్రం లో 1, సాంఘీక శాస్త్రంలో 99% మార్కులు 4 గురు విద్యార్థులు సాధించారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్దతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా ఇ. ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు, వినోదరావు, రశ్మిత, రాకేష్, , వి.యు. ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు పి. గోపికృష్ణ సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, నాగరాజు,రాము మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లిదండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మతం మారితే హక్కులు మారుతాయా?

# దళిత క్రైస్తవులకు 'ఎస్సీ' హోదా కల్పించాలి!

కొత్తగూడెం, ఏప్రిల్ 16/ ప్రజా దర్బార్: రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను అనుభవిస్తూ క్రైస్తవ్యాన్ని స్వీకరించినంత మాత్రాన, పుట్టుకతో వచ్చిన దళిత గుర్తింపును, హక్కులను ఎలా తొలగిస్తారని క్రైస్తవ సంఘాల నాయకులు ప్రశ్నించారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తిస్తూ తక్షణమే హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం కొత్తగూడెం మండల తహసీల్దార్ పుల్లయ్యకు పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ అధ్యక్షులు సి. హెచ్. శామ్యూల్ మాట్లాడుతూ.. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఆ హామీ మేరకు కేంద్రానికి తక్షణమే సిఫార్సు పంపాలని కోరారు. హోదా లేకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు విద్యావకాశాలను, యువత ఉద్యోగ అవకాశాలను కోల్పోయి తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.: కార్యదర్శి పాస్టర్ నాని మోజెస్ మాట్లాడుతూ.. "దేశంలో ఎవరైనా తమకు నచ్చిన మతాన్ని అనుసరించే హక్కు రాజ్యాంగం కల్పించింది. కానీ కేవలం ఎస్సీ వర్గాల వారు క్రైస్తవంలోకి మారగానే వారి రిజర్వేషన్లను




రద్దు చేయడం వివక్షా పూరితమైన చర్య. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని పేర్కొన్నారు. మతం మారినా సామాజిక స్థితిగతులు మారవని, కనుక దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సదానందం, చంద్రమౌళి, యోసేపు, ప్రమోద్, సందీప్, నెహెమ్యా, వేణుగోపాల్, క్రిస్టఫర్ తదితర పాస్టర్లు, సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ

## - కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న అడిషనల్ డీజీపీ చారు సిన్హా- నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశం:కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ

ప్రజాదర్బార్, కరీంనగర్ :లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ ఒ ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలన – సిబ్బందికి సూచనలు: కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో




అందేలా చర్యలు తీసుకోవాలి" అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు. తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# కొత్త కోల్కొంద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ కర్ణం లక్ష్మీనారాయణ

మోమిన్ పేట ఏప్రిల్ 16 ప్రజా దర్బార్. కొత్త కోల్కొండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ప్రొసీడింగ్స్ పంపిణీ చేసి ముగ్గులు వేయించి పనులు ప్రారంభించిన మాజీ సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి పథకాలు ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేసి, వారికి శుభాకాంక్షలు



తెలిపారు. గ్రామంలో ఈ కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం మరియు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల సభ నిర్వహణ -- ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికపై చర్చ

జన్నారం, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్) జన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమార్ షరీఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఎస్ ఐ ఉదయ్ కిరణ్ , ఏ ఎం సి చైర్మన్ లక్ష్మీనారాయణ ,సర్పంచులు నాయకులు పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ముఖ్యంగా ప్రజలకు అందుతున్న సేవలను మెరుగుపరచడం, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అధికారులు గ్రామాల వారీగా ఎదురవుతున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించారు. ప్రజాపాలనను మరింత



పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు పరస్పర సహకారం అవసరమని తహసిల్దార్ బక్కయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

దండేపల్లి, ఏప్రిల్ 16(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో గురువారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ భరత్, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ పాఠశాలల ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రైమరీ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ వస్త్రధారణలో నెత్తిపై గ్రాడ్యుయేషన్ టోపీ ధరించి నేత్రపర్వంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యాయురాలు శ్యామల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లూరు శ్రీనివాస్ , దండేపల్లి కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ గరిగే నరసయ్య , తాళ్ళపేట కాంప్లెక్స్



రిసోర్స్ పర్సన్ రాజ మహమ్మద్, వెల్గనూర్ రిసోర్స్ పర్సన్ రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి , తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా





మునుగోడు ఏప్రిల్ 16 (ప్రజా దర్బార్) మునుగోడులో శుక్రవారం సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు మద్దతు ధర చెల్లించాలని ధర్నా నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులతోపాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని నినాదాలు చేశారు.

## బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయం - బి ఎస్ పి



నాచారం, ఏప్రిల్ 16(ప్రజాదర్బార్ ) డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయం గా మహనీయుడు కాన్షిరాం బహుజన సమాజ్ పార్టీ ని స్థాపించాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభ తో పాటు బీఎస్పీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం అయిందని బిఎస్పీ నేతలు జాతీయ రాష్ట్ర సమర్వయకర్త అత్తార్ సింగ్, ఉప్పల్ మున్సిపల్ మల్కాజ్గిరి పార్లమెంట్ జోన్ ఇంచార్జ్ రవీంద్ర నాయక్, మల్కాజ్గిరి పార్లమెంటు ఇంచార్జ్ అనిత రెడ్డి, గౌడ సుదర్శన్ లు వర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జయంతి రోజున గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కు భారీ ఎత్తున బిఎస్పి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతంలో నాయకుల, కార్యకర్తల కృషి సమిష్టిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉప్పల్ ఇంచార్జ్ అప్పారావు, ఉప్పల్ అధ్యక్షుడు మింద్రాల నర్సింగరావు, అనిత లు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో నూతన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ మనోజ్ బాధితులు స్వీకరించారు



అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్ ):-అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో ఎర్రగుంట గ్రామం లో ఆరోగ్య కేంద్రంలో నూతన మెడికల్ ఆఫీసర్ గ డాక్టర్ మనోజ్ గురువారం చేపట్టారు డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన ప్రధమ ప్రాధాన్యత అన్నారు ఈ సందర్భంగా నూతన డాక్టర్ మనోజ్ కీ ఆరోగ్య కేంద్రం సిబ్బంది సుస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వాణి, డి పి ఎం ఓ వెంకటేశ్వరరావు, హెచ్ ఇ జయలక్ష్మి, హెచ్ ఎస్ ప్రకాష్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## కొబ్బరి కాయల వేలం పాటను రూ 3,80,000 కు దక్కించుకున్న యాదమ్మ

మల్కాజిగిరి, ఏప్రిల్ 16, (ప్రజాదర్బార్): మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నాడు కొబ్బరి కాయలు, పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాటను నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె. వెంకన్న, ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ బి రవీంద్రరెడ్డి సమక్షం లో నిర్వహించిన ఈ వేలం పాటను అత్య ధికంగా పాడిన యాదమ్మ రూ 3,80,000/బి ( అక్షరా మూడు లక్షల ఎనబై వేలు) కు దక్కించుకున్నారు. ఒక సంవత్సర కాలం పాటు ఆలయం ఎదుట కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకోనుటకు వేలం పాటను కైవసం చేసుకున్నారు. మే 15 2026 నుంచి వచ్చే సంవత్సరం 16 మే 2027 వరకు ఈ హక్కు అమలులో ఉంటుం ది. పాట సమయంలో సూచించిన నిబంధ నలకు లోబడి అమ్ముకోవాలని ఆలయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు , డా తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాది శంకర్, హేమంత్ కుమార్, పి.గణేష్(కన్నా) ,సంజీవ్ రవీంద్రారెడ్డి, అనిత, పద్మావతి, సురే ష్ సింగ్, భక్తులు కామేష్ రావు, లక్ష్మణ్, పద్మావతి ,వెంకటాచారి, ఎం.స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రామారెడ్డి మండల ప్రగతి నివేదిక..

# ప్రజలకు అర్థం కాని 'నోటి మాటలే 'నా!

రామారెడ్డి, 16 ఏప్రిల్ : (ప్రజాదర్బార్) : రామారెడ్డి మండల ప్రజల మధ్య ప్రగతి చర్చలు, ప్రజాపాలన నివేదికలు కేవలం అధికారుల 'నోటి మాటలు'గానే మిగిలిపోతున్నాయా? ఈ మండల కేంద్రంలో జరిగిన ఇటీవలి సమావేశంలో ఇదే ప్రశ్నలు ప్రజల గుండెల్లోకి చేరాయి. గురువారం ఉదయం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన మండల సమావేశంలో అధికారులు వివిధ శాఖల ప్రగతి నివేదికలు ప్రస్తావించారు. కానీ, మండల ప్రజలకు అర్థం కాని పెద్ద పెద్ద పదాల్లో, సౌండ్ సిస్టమ్ పగిలిన మాటల్లో వాటి అంతరార్థం చిక్కుకుపోయిందని స్థానికులు విస్తుకుంటు వెళ్లా రు. ప్రగతి ప్రజాపాలన నివేదిక అంటూ పేరు పెట్టిన ప్పటికీ, సామాన్య ప్రజలకు అది విస్తూ వెళ్లిన మాటల్లా మారిపోయింది. మండలంలోని రామారెడ్డి, రెడ్డిపేట్, మద్దికుంట, వంటి గ్రామాల నుంచి వచ్చిన రైతులు, కార్మికులు, మహిళలు ఫిర్యాదు చేస్తూ,మేము తెలుగులో మాట్లాడుకునే ప్రజలం. ఈ పెద్ద పెద్ద పదాలు, పగిలే మైక్‌లతో ఏమి అర్థం? మా మండలంలో రోడ్లు చెరుగిపోయాయి, నీటి సమస్యలు తీరడం లేదు, విద్యుత్ కట్‌లు రోజూ జరుగుతున్నాయి. ఇవి ఎప్పటికీ పరిష్కారం కావ డం లేదు. నివేదికలు చెప్పి ముగించేస్తున్నారు. అని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, స్థానిక ప్రజాప్రతి నిధులు ఈ సమస్యలపై గట్టి వాదనలు చేశారు. అధికారులు ఇప్పటికే కొన్ని పనులు పూర్తయ్యా యని, మిగతావి త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. కానీ, ప్రజలు దాన్ని 'నోటి మాట లు'గానే చూస్తున్నారు. ఈ సమావేశం ముగిసినా, మండల ప్రజల అభియాంతరికత తగ్గలేదు -- నిజమైన ప్రగతి చూడాలనే డిమాండ్ బలపడింది. మండలంలో గత ఆరు నెలలుగా రోడ్లు, నీరు, బ్రిడ్జి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఉదాహరణకు, రామారెడ్డి గ్రామంలోని ప్రధాన రోడ్డు గత రెండు సీజన్లుగా చెరుగుకుపోయి, రైతులు పంటలు మార్కెట్‌కు తీసుకెళ్లలేక కష్టపడుతున్నారు. విద్యా శాఖలో పురోగతి....అనంతరం ప్రజాపాలన కార్య క్రమంలో విద్యాశాఖకు సంబంధించిన పలు అంశా లపై మండల విద్యా అధికారి ఆనంద్ రావు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వంటి సదుపాయాలు అందుబాటు లో ఉన్నాయని పేర్కొన్నారు. మండలంలో 15 ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్‌మీడియట్ వరకు విద్యార్థుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని ఆయన వివరించారు. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం పెంచేందుకు వారంలో వేర్వేరు రోజుల్లో దోస, ఇడ్లీ, పొంగల్, బోండా వంటి అల్పాహారాలు, పప్పు, అన్నం, పాలు కలిపిన మెనూను అమలు చేస్తున్నామని తెలిపారు. "విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, అభ్యాస స్థాయి మెరుగుపడేలా ఈ చర్యలు ఉపయోగపడతాయి" అని ఎంఈఓ ఆనంద్ రావు అన్నారు. ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి,గ్రామీణ ప్రాంత విద్యార్థు లకు నాణ్యమైన విద్య అందేలా ప్రయత్నాలు సాగిస్తున్నదని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పాఠ్య సహాయం, పోషకాహారం వంటి అంశాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోం దని తెలిపారు. వ్యవసాయ రంగంలో గణనీయ పురోగతి.... మా మండలంలో వ్యవసాయ రంగంలో గణనీయ పురోగతి సాధిం చామని చెప్పారు. ఈ సీజన్‌లో 80 శాతం వ్యక్తిగత రైతులకు ఆధార్ లింక్‌తో కలపడం జరిగిందన్నా రు.రైతు భరోసా పథకం కింద కోట్ల మొత్తం చెల్లింపులు ఇచ్చాం. బీజాలు, ఎరువులు, పునర్జన్మ పథకం కింద ప్రయోజనం చేకూరింది. మండలం లో రైతులకు ఇప్పటికే ప్రయోజనాలు అందాయి. త్వరలో మిగిలినవి పూర్తి చేస్తామని నివేదించారు. ఇతర శాఖల నివేదికలు....మండల రెవెన్యూ అధికారి ఉమాలత మాట్లాడుతూ, మండలంలో భూమి సమస్యలు, ఆస్తి పత్రాలు, పెన్షన్లు, రైతు సంబంధిత సమస్యలపై త్వరిత పరిష్కారాలు చేస్తున్నామని తెలిపారు. గత మూడు నెలల్లో 500కి పైగా ఫిర్యాదులు పరిష్కరించామని, మిగిలినవి రెండు వారాల్లో ముగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షుడు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించండి

### సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే మురళి నాయక్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గిరిజన జిల్లా మానుకోట జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని పూర్తిగా కబ్జాకారుల చేతిలో మానుకోట జిల్లా నలిగిపోయిందని ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మానుకోట జిల్లా అభివృద్ధిపై దృష్టి సారంచాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మురళి నాయక్ ,డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ లు కోరారు. ఇప్పటికే జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం రైల్వే మెగా మెయిన్స్ ఫ్యాక్టరీ మంజూర అయిందని దీంతోపాటుగా పలు ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ యూనివర్సిటీ తో పాటు వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన కళాశాలలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు మా మురళి నాయక్ కోరగా దానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మహబూబాబాద్



జిల్లా నే కాదు అన్ని జిల్లాలను అభివృద్ధి పదంలో దూసుకుపోయేలా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని తెలిపారని ఎమ్మెల్యే అన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

### - ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

మంగపేట. ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్); రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థల డైరెక్టర్ గుమ్మడి సోమయ్య సూచించారు. గురువారం మంగపేట రైతు వేదిక భవనంలో ప్రజా పరిపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళిక ల అమలు పై సమీక్ష సమావేశాన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో స్థానిక ఎంపీడీవో బీ. భద్రు అధ్యక్షతన జరిగింది. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి వేదిక లో వివిధ శాఖల పనితీరును ఆయా శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వ సూచించిన విధంగా పథకాలు అమలు చేశారా లేదా అని సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు 99 రోజుల ప్రణాళిక లో అమలుపరిచారా లేదా సమీక్షించుకోవాలని రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాలతో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ శాఖల అధికారుల పనితీరు ను సమీక్షించిన తర్వాత అధికారులు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారా? లేదా? పరిశీలించాము అన్నారు. కొన్ని శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ప్రజల నుంచి ఆరోపణలు వెలువెత్తుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా రాష్ట్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారుల పై చర్యలు తప్పవని సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, మంగపేట మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ మహిళ సాధికారత మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, మంగపేట ఎంపీవో మహేందర్, మండల వ్యవసాయ శాఖ అధికారి నేదునూరి చేరాలు, మంగపేట ఎస్సైలు టీ విఆర్ సూరి, జి.శ్రీకాంత్, మంగపేట ఎంఈఓ పి. మేనక, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి అఖిల, టీజీ ఎన్పీడీసీఎల్ మండల ఏఈ కృష్ణారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లేపల్లి శివప్రసాద్, అయ్యోరి యనయ్య, చె ట్టి పిల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం ములుగు డివిజన్ కమిటీ సభ్యుడు నర్ర శివప్రసాద్ తో పాటు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుని కుమార్తె పెళ్లికి 'స్నేహబంధం'సహాయం

### జడ్.పి.హెచ్.ఎస్ 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థుల గొప్ప మనసు రూ:- 1.55 లక్షల ఆర్థిక సాయం

అయిజ, ఏప్రిల్ 16(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ పట్టణ కేంద్రంలో "మిత్రుడు లేకపోయినా.. మేమున్నాం" అంటూ చిన్ననాటి స్నేహితులు మానవత్వాన్ని చాటుతూ. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి, అయిజ పట్టణానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. అయిజ పట్టణంలోని్గానూ పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న కంసలి లక్ష్మీనారాయణ కొంతకాలం క్రితం మరణించారు. ఆయన కుమార్తె వినీల వివాహం నిశ్చయం కావడంతో, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పదవ తరగతి సహచర మిత్రులంతా ఒకటై 'స్నేహబంధం కమిటీ' పేరుతో ఏకమైన మిత్రులు తమ శక్తి మేరకు నిధులు సేకరించి, మొత్తం రూ: 1,55,314 నగదును పోగు చేసి గురువారం నాడు కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ నివాసానికి చేరుకుని, సేకరించిన మొత్తాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. మా తండ్రిగారి మిత్రులంతా కలిసి తమ ఇంటికి వచ్చి, పెద్ద దిక్కుగా నిలబడటంతో ఆ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల రూపంలో తమ తండ్రిని చూసుకున్నామని వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహబంధం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. "కేవలం చదువుకున్న



రోజుల్లోనే కాకుండా, జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉండటమే నిజమైన స్నేహం. మా మిత్రుని కుమార్తె పెళ్లికి మా వంతు సాయం అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. మా ఈ ప్రయత్నాన్ని చూసి ఇతర బ్యాచ్‌ల విద్యార్థులు కూడా ఇబ్బందుల్లో ఉన్న మిత్రులకు తోడ్పడాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

## స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 16, స్థానిక సమస్యలపై స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూం నగర్ నుండి బీరప్ప నగర్ వరకు సీసీ. రోడ్స్ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సీసీ. రోడ్డ్ పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రాధాకృష్ణరెడ్డి. వేణు యాదవ్ .పాపిరెడ్డి.మోహన్ రెడ్డి నరేష్ రాజు. సంపత్ రెడ్డి సునీల్ రెడ్డి.బస్తీ వాసులు పాల్గొన్నారు,

## శ్రీ వాసవి సేవ సమితి వారి ఆధ్వర్యంలో యాచకులకు పండ్లు అల్పాహారం పంపిణీ



జగిత్యాల, ఏప్రిల్16,జగిత్యాల పట్టణములో నూతనంగా ఏర్పడిన శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో 2026 ఏప్రిల్16 గురువారం రోజున శ్రీసాయిబాబా గుడి ముందట యాచకులకు పండ్లు అల్పాహారం ను వావిలాల శేఖర్ సౌజన్యంతో అందించారు యాంసాని శ్రీనివాస్ అధ్యక్షత న పంపిణీ చ్ఛశారు ఈ కార్యక్రమంలో గుండ నరేష్, గంప రాజేష్, పల్లెర్ల లవ్ కుమార్, వావిలాల శేఖర్, కోటగిరి రవీందర్, పుల్లూరి సత్యనారాయణ, జిల్లా ప్రకాష్, దొంతుల రాములు, కొత్త గంగాధర్, నలమాస్ గంగాధర్, ఉజ్జల రమేష్ చందర్, రాజేష్ ని రామచంద్రం, మానుక సంతోష్ యంసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం -- డ్రైవర్లకు కఠిన హెచ్చరికలు

చింతపల్లి ఏప్రిల్ 16 ప్రజాదర్బార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాల్గవ రోజు గోడకొండ్ల వీటి నగర్ మాల్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు, టూఫాన్ వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ బస్సు స్టాప్ లో అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు అవసరమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారికి కఠినంగా హెచ్చరికలు జారీ చేశారు. అలాగే పత్రాలు లేని వాహనాలపై జరిమానాలు విధించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.



## తిర్యాణి ఆశ్రమ పాఠశాలలో డీడీ ఆకస్మిక తనిఖీ



తిర్యాణి, ప్రజాదర్బార్16, ఎలాంటి అనుమతులు లేకుండా విధులకు గైహాజరైన ప్రధానోపాధ్యాయుడిపై డీడీ రమాదేవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆహారంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. నిబంధనలు, ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలను మోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఎన్ డబల్ సి స్టేట్ డైరెక్టర్‌గా శివరాత్రి నిఖిల్ నియామకం



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్, 16, నెచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎన్ డబల్ సి సంస్థ తెలంగాణ రాష్ట్ర స్టేట్ డైరెక్టర్‌గా శివరాత్రి నిఖిల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగాల సతీష్ (వైస్ ఛైర్మన్), జంత రామ్ చౌదరి (ఛైర్మన్), నాగయ్య ముదిరాజ్ (నేషనల్ డైరెక్టర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాత్రి నిఖిల్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, మరియు సస్టైనబుల్ డెవలప్మెంట్ లక్ష్యాల సాధనలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సామాజిక సేవ మరియు ప్రజా పరిపాలన రంగాల్లో తన అనుభవంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్ డబల్ సి కార్యకలాపాలను విస్తరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ నియామకంతో తెలంగాణలో ఎన్ డబల్ సి సంస్థ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## విద్యార్థులను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలి




మునుగోడు ఏప్రిల్ 16 (ప్రజా దర్బార్ )మునుగోడు మండలంలోని రత్తిపల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వేసవికాలం సెలవులు వస్తున్న కారణంగా ముందస్తుగా ఇంగ్లీష్ మీడియం లో అడ్మిషన్లు జరుగుతున్నాయి కావున ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు రెండు జతల యూనిఫాం డ్రెస్సులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తారని అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో ఉన్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను పొందాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, ఉపాధ్యాయురాలు ఆయేషా , సర్పంచ్ జిట్టగోని సైదమ్మ, రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, అంగన్వాడీ టీచర్ మంగమ్మ, ఆశా సుజాత,విద్యా నిర్విఘ్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బోల్గురి ముకేష్ , చంద్రమౌళి, పున్నం యాదమ్మ, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి సమావేశం



మేళ్ళచెరువు: ఏప్రిల్ 16(ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99రోజులలో భాగంగా గ్రామీణ మండల స్థాయి సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ప్రధాన సంక్షేమ పథకాలపై వివిధ శాఖల అధికారులు సమగ్ర సమాచారం అందించారు. లబ్ధిదారులు తమ అనుభవాలు అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ,తాసిల్దారు, సర్పంచులు,మండల స్థాయి అధికారులు, పంచాయితీకార్యదర్శులు, ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లోపాలను సరిదిద్ది న్యాయం చేయండి పసుపు రైతుల ఆవేదన



నిజామాబాద్ ఏప్రిల్ 16: ప్రజా దర్బార్ ప్రతినిధి: పసుపును పచ్చ బంగారంగా అభివర్ణించే రైతులు దాదాపు తోమ్మిది మాసాలు పండించి తీసుకువచ్చిన వస్తువునకు కనీస మద్దత్తు ధర లేకపోవడంతో తీరం నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు వస్తే రైతులు నిలువుదోపిడికి గురయ్యే పరిస్థితులు ఉన్నాయి. మార్కెట్ ఫీజు క్వింటాళ్ కు రూ.2 చోప్పున వచ్చే ఆదాయం ద్వార ప్రతి ఎడాది మార్కెట్ కు రూ.11 నుంచి 13 కోట్ల ఆదాయం వస్తుంది. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు ప్రధాన ఆదాయ వనరు పసుపు క్రయ విక్రయాలే. అయితే మార్కెట్ యార్డులో రైతులు నష్టపోకుండా జరుగాల్సిన ఈ నామ్ విక్రయాల్ కేవలం సీజన్ లోనే మోరాయించడం ట్రేడర్లు సిండికేట్ గా మారి దోచడం ఆనవాయితిగా వస్తుంది. ట్రేడర్లు, పాలకవర్గం, అధికారులు కుమ్మక్కై ఆన్ లైన్ లో జరుగాల్సిన పసువు కోనుగోళ్లు బహిరంగ వేలం అనే ప్రక్రియకు తెర దిస్తారనేది ప్రధాన ఆరోపణ. ప్రతిసీజన్ లో ఎవ్వరి వాటాలు వారికి వేలుతాయని అందుకే రైతులు నిలువుదోపిడికి గురవుతున్న సాఫ్ట్ వేర్ లోపాలునెలల కోద్ది సరిచేయడం లేదని రైతులు మండిపడుతున్నారు. ఈ నామ్ వ్యవస్థ, జాతీయ పసుపు బోర్డు వ్యవస్థ ఉండగా రైతులను ట్రేడర్లు సిండికేట్ గా మారీ దోచుకుంటున్నారని వారి అగ్రహనికి కారణం అని చెబుతున్నారు. నిజామాబాద్ రాజకీయ ముఖ చరిత్రను మార్చిన పసువు రైతులు యార్డులో జరుగుతున్న దోపిడీపై మల్లి పోరుబాట పట్టడంతో అధికార పార్టీ నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయి. బుదవారం రాత్రి మార్కెట్ యార్డు అధికారులు ఈ నామ్ ద్వార గురువారం నుంచి కోనుగోళు చేస్తామని ప్రకటించారు. సాఫ్ట్ వేర్ లోపాలను సరిదిద్దుతారా లేదా క్రయ విక్రయాలు ఎలా చేస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారు.

### వాహనదారులు తప్పనిసరిగా

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్ కుమార్




కారేపల్లి, ప్రజాదర్బార్ ఎప్రిల్ 16:రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం అరైవ్- అలైవ్ రోడ్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ బైరు గోపితో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడంతో కలిగే అనర్థాలతో కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రతి ఏట రోడ్డు ప్రమాదాలతో అనేకమంది దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ తారకమంత్రమని, పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చున్నారు.

## మలబార్ గోల్డ్ లో కరీనా కపూర్ చే 'ఆర్టిస్ట్రి స్టోర్' ఆవిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రజా దర్బార్) : నగరంలో మలబార్ గోల్డ్, డైమండ్స్ వద్ద తన 'ఆర్టిస్ట్రి స్టోర్'ను బాలివుడ్ నటి కరీనా కపూర్ ఖాన్ చేతులమీదుగా ఆవిష్కరించినట్లు మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహమ్మద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రత్యేకమైన క్యూరేటెడ్ లగ్జరీ జ్యువెలరీ డెస్టినేషన్ గా ఈ స్టోర్ ను నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ ప్రారంభం ద్వారా వ్యక్తిగత అనుభవం, నైపుణ్యం, ప్రత్యేకత, కన్సల్టేషన్ ఆధారిత సేవలను సమన్వయ పరుస్తూ రిటైల్లో కొత్త దిశగా అడుగు వేసినట్లు తెలిపారు. జ్యువెలరీ రిటైల్లో మరింత క్యూరేటెడ్, రిలేషన్షిప్ ఆధారిత విధానానికి తాము మారుతున్నట్లు తెలిపారు. నాణ్యత, పారదర్శకత, దీర్ఘకాలిక విలువల పట్ల తమ నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేస్తుదన్నారు. కరీనా కపూర్ ఖాన్ మాట్లాడుతూ జ్యువెలరీ అనేది ఇప్పుడు చాలా వ్యక్తిగతమైనదని, అది వ్యక్తిత్వం, జీవిత ఘట్టాలు, వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ




కార్యక్రమానికి మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆశర్ ఓ, రిటైల్ హెడ్(రెస్ట్ ఆఫ్ ఇండియా) సిరాజ్ పి.కె. హైదరాబాద్ జోనల్ హెడ్ మహమ్మద్ షరీజ్ కె. ఇతర ప్రముఖులు హాజరైనట్లు తెలిపారు.

# నాలుగు మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్15(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని మొక్కజొన్న రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అంతటా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. నాలుగు మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఆయన తెలియజేశారు. బాసర, ముధోల్, లోకేశ్వరం, తానూర్ మండలాల్లో కొనుగోలు ప్రారంభిస్తామని, ఈపాటికి కొన్నిచోట్ల కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో మొక్కజొన్న పంట అధికంగా ఉన్నందున ఎక్కువ స్థాయిలో కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, అవసరం ఉన్నచోట్ల సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తక్కువ ధరకు తమ పంటను రైతులు అమ్ముకోవద్దని, ప్రభుత్వ కొనుగోలు



కేంద్రాల్లోనే పంటలను అమ్మాలని ఆయన సూచించారు. కేంద్రాల విషయంలో సంబంధిత శాఖ మంత్రికి, అధికారులకు మాట్లాడడం జరిగిందని, అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## హుస్నాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





హుస్నాబాద్, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్) రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని భద్రకాళి హాస్పిటల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వాహనదారులు తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనుభవజ్ఞులైన నేత్ర వైద్య నిపుణులచే అత్యాధునిక పరికరాలతో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన వారికి పోలీసు అధికారులు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం ఎంత ముఖ్యమో, తద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, శారీరక ఫిట్‌నెస్, ముఖ్యంగా కంటి చూపు మెరుగుపరచడం ద్వారా ప్రమాదాల రేటును తగ్గించవచ్చని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం



గద్వాల ఏప్రిల్ 16 ప్రజాదర్బార్ : గద్వాల్ లోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి,వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం తెలంగాణ ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. దోస్త్ (ఊూూ) ద్వారా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందదలచిన విద్యార్థులకు ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పూర్తిగా ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలని, అలాగే 10వ తరగతి మెమోలోని పేరు మరియు ఆధార్ కార్డులోని పేరు మధ్య ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌కు సంబంధించిన వివరాల కోసందోస్త్ కో ఆర్డినేటర్ పి. సురేష్ బాబు ను 9052250692 నంబర్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కారు పల్టీ కొట్టి యువకుడి దుర్మరణం



ప్రజా దర్బార్ /తిరుమలగిరి ఏప్రిల్ 16 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జిబి తండా సమీపంలో కారు పార్టీ కొట్టిన ఘటనలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన చింతలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం తండాకు చెందిన నవీన్ (20) తన మిత్రులతో కలిసి పెట్రోల్ కోసం కారులో బయలుదేరారు మార్గమధ్యంలో లారీని అధిగమించే క్రమంలో కారు టైర్లు గాలి తక్కువగా ఉండటంతో వాహనం అదుపుతప్పి. ఈ ప్రమాదంలో నవీన్ అక్కడికక్కడే మృతిచెందగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుల్బర్గా ఎమ్మెల్యే బస్వరాజ్ ని కలిసిన రాజా సదానంద్



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,16, గుల్బర్గా బిజెపి ఎమ్మెల్యే బస్వరాజ్ చింతల్ లోని సాయి కాలనీ కి వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన చింతల్ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పోరేటర్ రాజా సదానంద్ ఈ కార్యక్రమంలో సంతోష్ పటేల్ రామ్ సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## ఖాజీపల్లి చెరువులలోకి కాలుష్య జలాలు

జిన్నారం, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజీపల్లి చెరువులు కాలుష్య జలాలతో నిండిపోతుండటంపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల నుంచి విడుదలవుతున్న కాలుష్య నీటిని అయ్యమ్మ చెరువులోకి వదులుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. అయ్యమ్మ చెరువు శుద్ధిపేరుతో ఈ కలుషిత జలాలు కిష్టయ్యపల్లి మీదుగా ఖాజీపల్లి ధర్మి చెరువులోకి చేరుతున్నాయని తెలిపారు. ధర్మి చెరువు పూర్తిగా కాలుష్య జలాలతో నిండిపోవడంతో ఆ నీరు గండి చెరువులోకి ప్రవహిస్తూ పరిస్థితిని మరింత దారుణంగా మారుతుంది. దీంతో ధర్మి చెరువు, గండి చెరువులు రెండూ కలుషితమై, పశువులు మరియు జంతువులకు తాగునీటి కొరత ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. చెరువులపై ఆధారపడి జీవించే మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటోందని, చేపలు చనిపోతుండటంతో తీవ్ర నష్టాలు చవిచూస్తామని వారు తెలిపారు. అయ్యమ్మ చెరువు శుద్ధి పేరుతో ఇతర చెరువులను నాశనం చేయడం సమంజసం కాదని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కాలుష్య జలాలు చేరుతున్న చెరువులను వెంటనే శుద్ధి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కలిసి కట్టుగా పని చేయాలి

**- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సహా పలు సంక్షేమ పథకాల అమలు-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సూచనలతో మెరుగైన పాలన-ట్రాఫిక్ నియమాల పాటించడంతో ప్రమాదాల నివారణ,గోల్డెన్ అవర్ సహాయానికి ప్రోత్సాహకం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**



పెద్దపల్లి,ఏప్రిల్ 16(ప్రజాదర్బార్):గురువారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని,ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నూతన

రేషన్ కార్డుల జారీ,సన్న బియ్యం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,చేయూత పింఛన్లు,గృహ జ్యోతి,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని,ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్నరు.కలెక్టర్,తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు.ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ఏరైవ్-ఏలైవ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ,ఓవర్ స్పీడింగ్ తగ్గించడం,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని,అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,మున్సిపల్ కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో ఆధ్యాత్మిక శోభ.. సేవ గుణాన్ని చాట్టుకున్న అన్నాతమ్ముళ్లు

రంగారెడ్డి 16 ఏప్రిల్ (ప్రజాదర్బార్):- ఫరూక్ నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామ పంచాయతీ గుండ్య నాయక్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ మాత (పోరాదేవి) ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పుణ్యకార్యానికి తమ వంతు సహకారంగా అన్నారం గ్రామ వాస్తవ్యులు యువ నాయకులు ఉదారత చాటుకున్నారు. ఆలయ నిర్మాణానికి తమ తల్లి పీర్లగూడెం చంద్రమ్మ పేరును స్మరించుకుంటూ తమ వంతుగా 10,016 రూపాయలు వినోద్ నాయక్ అకౌంట్ కి ఫోన్ పే చేసి యువత కి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా జిత్వమైండ్స్ అధినేత, మోటివేషనల్ స్పీకర్ ముప్పిడి రవి మాట్లాడుతూ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ అమ్మవారి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. భక్తులందరి సహకారంతో త్వరలోనే ఈ ఆలయ నిర్మాణం పూర్తయి. భక్తులకు అందుబాటులోకి రావాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుంటాము అని ముప్పిడి బ్రదర్స్ అన్నారు. అలాగే మీరు చేస్తున్న కార్యక్రమం చాలా గొప్పది, ఆధ్యాత్మిక చరిత్ర లో నిలిచిపోయే పని చేస్తున్నారు. మన తండాను చూసి చాలా గర్వాంగా ఉంది అని ఎంతో సంతోషపడ్డారు , తాండ పెద్దలు వెంకటయ్య,



ఖందర్, నర్సింహా, సురేష్, రాజు ,ఉమేష్ సమక్షంలో ఆలయ కమిటీ ప్రతినిధి వినోద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తిభావంతో ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి ఇంత పెద్ద మొత్తంలో సాయం చేసిన రవి, రాజు, నవీన్ బ్రదర్స్ ని ప్రత్యేకంగా అభినందించారు. సేవాలాల్ మహారాజ్ మరియు జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ముప్పిడి బ్రదర్స్ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి. ఈ కార్యక్రమంలో వాల్యా, నార్య, శ్రీను, సురేష్, వినోద్ కుమార్, రాజు, శంకర్, మహేష్, గోపాల్, సూరి, కుమార్ మరియు తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల నుండి జాగ్రత్తలు వహిస్తూ విధులు నిర్వర్తించాలి: సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 16, ప్రజాదర్బార్ ప్రతినిధి : అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని : జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికి అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వడగలుల నుండి రక్షణకు కూలింగ్ గ్లాసెస్ అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తీవ్ర ఎండల సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ట్రాఫిక్ సిబ్బంది,బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ మరియు వివిధ బందోబస్తు విధులలో పాల్గొనే వారు నీరు, గ్లూకోజ్ తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఎండల ప్రభావం తగ్గించే విధంగా తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని,తగిన జాగ్రత్తలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ గారు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగ వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నియమలపై, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలపై,మైనర్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం:ప్రిన్సిపాల్ టి బాలరాజు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్ ) అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సి ఓ ఈ లు, రెగ్యులర్ జూనియర్ కళాశాలలు వృత్తి విద్య సైనిక కళాశాల నందు2026-2027 విద్య సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి. ఎం ఈ సి. సీఈసీ. కోర్సుల నందు అడ్మిషన్లు కొరకు మార్చి 2026 లో పదవ తరగతిలు పబ్లిక్ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా టీజీఎస్ డబ్ల్యు, ఆర్ జె సి సి ఈ టి. 2026 కు ఈనెల 6 నుండి 25వ తేదీ వరకు దరఖాస్తులు కొరబడుతున్నాయని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ టీ బాలరాజు తెలియజేశారు దానికి గాను అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు మే 15వ తేదీన జరుగు పరీక్షకు హాజరు కావాల్సి వస్తుంది మరియు మెరిట్ ప్రాదిపదికన ఎంచుకున్న ఎంపిక చేయుచబడుతుంది కాబట్టి అర్హత కలిగిన విద్యార్థులు తగిన సర్టిఫికెట్స్ తో ఆన్లైన్లో అప్లై చేయగలరు వివరాలకు దగ్గరలోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ లను సంప్రదించగలరు.అని తెలియజేశారు.



# పీఎం ఇంటర్న్‌షిప్ పథకాన్ని జిల్లాలో అర్హులైన యువత సద్వినియోగించుకోవాలి

### జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి.



మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): యువతకు వృత్తిపరమైన నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఇంటర్న్‌షిప్ పథకం (పిఎంఐఎస్) ను జిల్లాలో అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్. శ్రీమన్నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ పథకం కింద సంవత్సరానికి 1.25 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రస్తుతం మూడో దశలో అభ్యర్థులకు ఇచ్చే స్టైఫండ్‌ను రూ.9,000కు పెంచినట్లు ఆయన తెలిపారు. అదనంగా వన్‌టైమ్ గ్రాంట్‌గా రూ.6,000 కూడా అందజేయబడుతుంది. ఇందుకోసం కావాల్సిన అర్హతలు 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షలలోపు ఉండాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ పూర్తిచేసినవారు లేదా చివరి సంవత్సరం చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని... ఈ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా అభ్యర్థులకు ప్రముఖ సంస్థలలో వాస్తవ పని అనుభవంతో పాటు వృత్తి నైపుణ్యాలు పెంపొందించబడతాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, ఐటీ, తయారీ వంటి 24 రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు శిక్షణ అందిస్తున్నాయి. ఇంటర్న్‌లకు నెలకు స్టైఫండ్‌తో పాటు వ్యక్తిగత బీమా సౌకర్యం కూడా కల్పించబడుతుంది. ఈ పథకం ద్వారా శిక్షణ పొందిన యువతకు భవిష్యత్తులో ఉద్యోగాలలో స్థిరపడే అవకాశాలు మెరుగవుతాయి. అర్హులైన యువత ఈ నెల 28వ తేదీ లోగా అధికారిక వెబ్‌సైట్ https://pminternship.mca.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఈ పథకంపై అవగాహన పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, యువత పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రతి కార్యాచరణ ప్రజా సంక్షేమం కొరకే....

### -- ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చెయ్యాలి:కలెక్టర్ హైమావతి

కొమురవెల్లి ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమల్లో ప్రజలను భాగస్వాములను చెయ్యాలని ప్రభుత్వం చేపట్టిన ప్రతి పని ప్రజా సంక్షేమం కొరకే అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల సభ కొమురవెల్లి మండకేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆమె పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లా ప్రజల,రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం 6 గ్యారంటీల అమలు కోరకు రూ 1000 కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రతివారం ఒక డిపార్ట్మెంట్ ను తీసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ ప్రక్రియను నిర్వహితున్నామని అన్నారు. పరిశుభ్రత, హెల్త్ వీక్,అరైవ్ అలైవ్ కార్యక్రమలను చేపట్టి గ్రామ సభల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు భద్రతపై అవగాహన కల్పిస్తునామని తెలిపారు.డ్రగ్స్ నియంత్రన,రైతు సంక్షేమం, విద్యా,క్రీడలు యువజన సంక్షేమం, మహిళా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిర్ణీత ప్రణాళిక ప్రకారం 99 రోజులలో పూర్తి చేస్తామని తెలిపారు.జిల్లాలో కొత్తగా 25 వేల రేషన్ కార్డులను మంజూరు చేసి పాత కార్డుల్లో 37 వేల మంది సభ్యులను చేర్చి ప్రతినెల 6580 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను



ప్రవేశపెట్టి మర్కుక్ మండలంలో ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరగతులు నిర్వహిస్తుందని తెలిపారు. కొండపాక మండల కేంద్రంలో రూ 200 కోట్ల లతో 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ దివ్య , ఎంపీడీవో లక్ష్మప్ప , సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు, ప్రజాప్రతినిధులు మహాదేవుని శ్రీనివాస్ మండల స్థాయి అధికారులు,సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలి

### నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ -డీఈవో అశోక్

నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 16) ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలి అని నాగారం మండల స్పెషల్ ఆఫీసర్ డ డిఈఓ అశోక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా నాగారం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రగతి ప్రణాళికను అమలు చేస్తోందని, ఇప్పటికే గ్రామసభలు, ప్రజా ప్రతినిధులకు శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలవుతున్నందున రైతులు ముందస్తుగా బుకింగ్ చేసుకునేలా అవగాహన కల్పించాలి. మధ్యాహ్న భోజన పథకంలో మెనూను కచ్చితంగా పాటించాలి. డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి బడిబాట పట్టించాలి. వేసవి దృష్ట్యా ప్రధాన కూడళ్లలో



చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.రహదారి భద్రతపై 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో వినూత్నంగా అవగాహన కల్పించాలని సూచించారు.?చేయూత వంటి పథకాల్లో అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరేలా పర్యవేక్షణ ఉండాలని, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ దేవేంద్ర ప్రసాద్ ఎంపీడీఓ ఏ భీమ్ సింగ్, ఏవో కృష్ణ కాంత్ ఎంఈఓ వాసం ప్రభాకర్ ఎస్ఐ ఎస్ చిరంజీవి వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లోనే ప్రసవం... తల్లి, శిశువు సురక్షితం

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, ఏప్రిల్ 16: జైనూర్ మండలం రాసిమెట్ట గ్రామానికి చెందిన ఆదివాసీ గర్భిణి కుంరా అనురాధ (22)కు గురువారం అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌ను ఆశ్రయించారు. అంబులెన్స్ సిబ్బంది ఆమెను జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో జామ్ని గ్రామం సమీపంలో నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ సమయంలో 108 ఈఎంటీ ప్రశాంత్ కుమార్ సమయస్ఫూర్తితో అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు. అనంతరం తల్లి, శిశువును జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



### కొట్లాట కేసులలో

# 8 మందికి జైలు శిక్ష,జరిమానా

కోదాడ, ఏప్రిల్16(ప్రజాదర్బార్): కొట్లాట కేసులో 8 మందికి న్యాయస్థానం జైలు శిక్ష జరినామా విధించినట్టు గురువారం కోదాడ రూరల్ ఎస్సై పిహెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం కోమరబండ గ్రామంలోని కొట్లాట కేసులో 8 మందిలో మొదటి ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 4500 రూపాయల జరిమానా, మిగిలిన ఏడుగురికి ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2,500 రూపాయల జరిమానాను కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం న్యాయమూర్తి మహమ్మద్ ఉమర్ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. 2017 సంవత్సరం ఫిబ్రవరి నెలలో కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమరబండ గ్రామంలోని మద్దెల సరిత(భర్త: రాజారామ్)ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి యస్.ఐ. అయిన యం.విజయ ప్రకాష్ కేసు నమోదు చేసినారు.కేసు తదనంతరం విచారణ పూర్తి చేసి కేసు అభియోగ పత్రాలను ఆధారాలతో సహా కోదాడ మొదటి అదరపు న్యాయస్థానం నందు ఫైల్ చేయడం జరిగింది. ఈ కేసు విషయం లో కోదాడ మొదటి అదరపు న్యాయస్థానం న్యాయమూర్తి కేసులోని సాక్షాదారాలు పరిశీలించి కందుల గురుస్వామికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 4500 రూపాయల జరిమానా,



అతని వర్గానికి చెందిన మిగిలిన ఏడుగురు కందుల నాగార్జున, కందుల రామకృష్ణ,కందుల నవీన్, కందుల శ్రీకాంత్,కందుల వెంకటేష్ కందుల శోభ మరియు చెవుల వీరబాబు లకు ఒక్కొక్కరికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2,500 రూపాయల జరిమానా అని తీర్పును వెల్లడించారు. ఈ యొక్క కేసులలో న్యాయస్థానం తరఫున ప్రాసిక్యూషన్ తరపున ఏ పి పి అయిన ఎం డి గౌస్ పాషా వాదనలు వినిపించారని, అందుకు కోర్టు కానిస్టేబుల్ పల్లా నరేష్ సహకరించినారని కోదాడ రూరల్ ఎస్సై పిహెచ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.

### నాణ్యతా ప్రమాణాలతో

# ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి:జిల్లా కలెక్టర్

కోదాడ,ఏప్రిల్16(ప్రజాదర్బార్): ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసుపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.గురువారం కోదాడ ఏరియా అసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్



సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపర్డెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్ అలీ, డాక్టర్లు పద్మావతి, నరసింహ, లక్ష్మణ్, మెడికల్ ఈఈ రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ వైద్య శాఖ ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు కంటి చూపు పరీక్షలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోఅ పోలీస్ పరేడ్ మైదానంలో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ – అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు బాదావత్ సంతోషం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వాహనదారులకు కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తుందని, కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి కూడా రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందుకే ఇలాంటి కంటి పరీక్ష శిబిరాలునిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు ప్రతి 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారు కచ్చితంగా కళ్లజోళ్లు ఉపయోగించాలని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు మీద క్రమశిక్షణ పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలమని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారురోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, వాహన వేగ నియంత్రణ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాల్సిన అవసరాన్ని కూడా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గుర్తు చేశారు. "అరైవ్--అలైవ్" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రతి వ్యక్తి స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ విభాగ అధికారులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు. అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై వివరణ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్.స్వయం గా డ్రైవర్ లకు అక్షరాలను గుర్తించడం లో ఉన్న కంటి సామర్థ్యాన్ని పరిశీలించారు.

### మరిపెడ కూరగాయ వ్యాపారస్తులను

# మోడల్ మార్కెట్లోకి తరలించాలి

### –నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 16 :– వీధుల్లో ఉన్న చిరు కూరగాయ వ్యాపారస్తుల్ని వెంటనే మోడల్ మార్కెట్ లోకి తరలించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరియు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను సిపిఐ బృందం సందర్శించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి 2022లో అందుబాటులోకి తెచ్చిన మోడల్ మార్కెట్ ని కూరగాయ వ్యాపారస్తులు కొన్ని రోజులు మాత్రమే ఉపయోగించుకొని తిరిగి వీధుల్లో వ్యాపారం చేయడం వలన వాహనదారులు, షాప్ వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. నూతన పాలకమండలి దృష్టిసారించి నిరుపయోగంగా ఉన్న మోడల్ మార్కెట్ ను వ్యాపారస్తులు ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా చేపలు అమ్ముకునే వారికి కూడా అదే మార్కెట్లో కొంత స్థలం కేటాయించాలని కోరారు సంత నుండి బయటకు వెళ్లడానికి వెనుక వైపు ఉన్న



దారిని తిరిగి ఉపయోగం లోకి తీసుకు రావడం పై దృష్టి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట ప్రెస్ క్లబ్‌లో 'ఏకపక్ష రాజ్యం'..?

### కమిటీ పేరుతో కొందరి ఆధిపత్యం -- జర్నలిస్టుల ఆగ్రహం ఉధృతి

సూర్యాపేట, ఏప్రిల్ 16: సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమిటీ ఏర్పాటును పూర్తిగా ఏకపక్షంగా నిర్వహించి, కొందరి మధ్యే పదవుల పంపకం జరిపారని సీనియర్ జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టజెఫ్) జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య రోపించారు. ప్రెస్ క్లబ్ అనే సామూహిక వేదికను కొందరి వ్యక్తిగత స్వార్థాలకు వేదికగా మార్చుతున్నారని మండిపడింది. సీనియర్ జర్నలిస్టులకు కనీస సమాచారం ఇవ్వకుండా, గోప్యంగా అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారులను ఖరారు చేసి, తర్వాత నాటకీయంగా సమావేశం నిర్వహించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్లేనని పేర్కొన్నారు. 'పిల్లి కళ్లుమూసుకుని పాలు తాగినట్టుగా' వ్యవహరిస్తూ, అందరి అభిప్రాయం తీసుకున్నట్లు చెప్పడం జర్నలిస్టులను అవమానించే చర్య అని తీవ్రంగా విమర్శించారు. పాత సభ్యులే మళ్లీ కొనసాగించడం 'పాత సీసాలో కొత్త సారాయి' అన్న దానికంటే మించి లేదని, అసలు మార్పు అనే మాటకే అర్థం లేకుండా పోయిందన్నారు. సోషల్ మీడియా ఫార్వర్డ్‌లతో సమావేశాలు నిర్వహించడం, వచ్చిన వారితోనే కమిటీని సమర్థించుకోవడం పారదర్శకతపై పెద్ద సందేహాలను రేకెత్తిస్తోందని తెలిపారు. గత కమిటీల ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల వివరాలు ఎక్కడికి పోయాయో ఇప్పటికీ బయటకు రాకపోవడం గంభీరమైన అంశమని పేర్కొన్నారు. ఈ ప్రశ్నలను తప్పించుకునేందుకే మళ్లీ అదే వర్గం ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారా అనే అనుమానం కలుగుతోందని



వ్యాఖ్యానించారు. సంఘాలకు సంబంధం లేదని చెబుతూ, మరోవైపు కొన్ని సంఘాల ప్రాతినిధ్యం చూపించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ' ప్రెస్ క్లబ్ అందరిదే -- గుత్తాధిపత్యానికి స్థానం లేదు' అని స్పష్టం చేసిన మరో వర్గం, ఇది కొందరి వ్యక్తిగత కోట కాదు, ప్రతి జర్నలిస్టుకు సమాన హక్కులు ఉన్న వేదిక అని పేర్కొంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని, పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీని పునర్నిర్మించాలని డిమాండ్ చేసింది. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి మార్పు వైపు అడుగులు వేయాలని, లేదంటే జర్నలిస్టుల ఐక్యత పూర్తిగా దెబ్బతిని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం వంటి లక్ష్యాలు కేవలం నినాదాలకే పరిమితమయ్యే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు.

# నిరుద్యోగులకు ఉపాధి నెపంతో దోపిడీ చేస్తున్న కల్వకుర్తి రాష్ట్ర రవాణా శాఖ

### షాపుల కిరాయిదారులు. అధిక కిరాయిలు వసూళ్లు వ్యాపారాలు నామ మాత్రం కిరాయిలు తగ్గించాలని ఆర్టీసీ వారికి విన్నపం

ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా దర్బార్ రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిర్మించినటువంటి దుకాణ సముదాయమునకు ఆర్టీసీ వారు ఇష్టం వచ్చినట్లు దుకాణాలలో రేట్లు పెంచడం తో నాఇబ్బందులుఎదుర్కొంటున్నామని ఆర్టీసీ నిర్మించిన దుకాణ సముదాయమునకు ఆర్టీసీ బస్టాండ్లో వ్యాపార లావాదేవీలు మెండుగా జరుగుటలేదని కానీ షాపుల రెంట్లు అధికంగా వసూళ్లు చేస్తున్నారని కిరాయి దారులు ప్రజా దర్బార్ విలేకరికి విన్నవించారు తక్కువ కిరాయిలు తీసుకోవాలని ఆర్టీసీ వారిని కోరుతున్నారు. అదేవిధంగా ఆమనగల్ బస్టాండ్ లో నాలుగు మండలాల కూడలి ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు మహిళలకు పురుషులకు రెండేసి చొప్పున మరుగుదొడ్లు ఉన్నావని మరుగుదొడ్లు ప్రయాణికులకు అనుకూలంగా నిర్మించాలని ఆర్టీసీ వారిని కోరుతున్నారు నీటి సౌకర్యం సౌకర్యంగా లేదని నెల రోజులు సత్య సాయి బాబా సేవా సమితి వాళ్ళు ప్రయాణికులకు బాటసారిలకు ఉచిత నేటి సౌకర్యం కల్పిస్తున్నారని జూన్ 15 నుండి ఏప్రిల్ నెల వరకు ప్రయాణికులు నీరు నీటి సౌకర్యం కల్పించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు కావున కల్వకుర్తి డిపో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు బాటసారిలు



పట్టణ వాసులు ఆర్టీసీ డిపో మేనేజర్ గారిని కోరుతున్నారు. లక్షల కొరది కిరాయిలు వసూలు చేస్తూ సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపిస్తున్నారు అదేవిధంగా బస్టాండ్ లో బస్సులు రద్దుగా ఉన్నప్పుడు కూడా ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు రహదారిలో వెళ్ళినట్టు వెళుతూ ప్రమాదాలకు ప్రమాదాలు గురయ్యా అవకాశం మెట్టుగా ఉన్నందున వాహనాలను బస్టాండులో రాకుండా ఆర్టీసీ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణవాసుల ప్రయాణికులు ఆర్టీసీ వారిని కోరుతున్నారు. ప్రజా దర్బార్ న్యూస్.

### ప్రజా పాలన -- ప్రజా ప్రణాళిక మండల స్థాయి సమావేశం ఘనంగా" శాఖల సమన్వయంతో గ్రామ సమస్యలకు శాశ్వత పరిష్కారం"

వట్టిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): వట్టిపల్లి మండలంలో "ప్రజా పాలన -- 99 రోజుల ప్రజా ప్రణాళిక" కార్యక్రమం భాగంగా మండల స్థాయి సమావేశం స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ సెక్రటరీలు, హెల్త్, ఇరిగేషన్, వెటర్నరీ, మహిళా సంఘాలు, హౌసింగ్, ఉపాధి హామీ, విద్యా శాఖలకు చెందిన అధికారులు మరియు పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ "ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరుతున్నాయా లేదా అన్నది సమీక్షించడం చాలా ముఖ్యం. ప్రతి శాఖ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలి" అని పేర్కొన్నారు. అలాగే "గ్రామ సర్పంచులు, సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే సమస్యలు తలెత్తవు. సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చు" అని సూచించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ శాఖల పరిధిలో జరుగుతున్న పనులు, ప్రణాళికలను వివరించగా, కొన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను



సర్పంచులు ప్రస్తావించగా వాటిని నమోదు చేసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని స్పెషల్ ఆఫీసర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్ రెడ్డి, ఎంపీవో ఖాజా మైనుద్దీన్, ఎంఈఓ రంజిత్ కుమార్, ఏపీఓ, ఇరిగేషన్ ఏఈ, కరెంట్ ఏఈ, హెల్త్ శాఖ సిబ్బంది, సర్పంచులు, ఉప సర్పంచులు, సెక్రటరీలు మరియు పలు పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముధోల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి బిజెపి నాయకుల సన్మానం

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజా దర్బార్): నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో ఇటీవలఎన్నుకోబడ్డ ప్రింట్ ఉఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గానికి మండల బీజేపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా అధ్యక్షులు సునీల్ జోందలే (ప్రజాపక్షం రిపోర్టర్ ), ఉపాధ్యక్షులు సోన్ కాంబ్లె (తెలంగాణ వెన్నెల వాక్కు)రిపోర్టర్, కార్యదర్శి రమేష్ (ఆంధ్రప్రభ రిపోర్టర్), సంయుక్త కార్యదర్శి శరత్ (పోరు తెలంగాణ రిపోర్టర్) లను సన్మానించిన తధనంతరం సభ్యులైన మురళి గౌడ్(ప్రజాదర్బార్ రిపోర్టర్), మల్లేష్ (ప్రజాదర్బార్ ఫోటోగ్రాఫర్)జాదవ్ నాగేష్ (ప్రైమ్ న్యూస్ ఛానల్),బషీర్ (మున్సిఫ్ రిపోర్టర్ ),విజయ్ (విజన్ ఆంధ్ర రిపోర్టర్ )దుర్గాప్రసాద్(సూర్య రిపోర్టర్) లను సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సునీల్, సభ్యులు మాట్లాడుతూ నిస్వార్థంగా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ప్రజల సమస్యలను, .నిరుపేదల సమస్యలను అధికారుల వరకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఐక్యంగా ఉండి తమ కార్యాచరణను ముందుకెళ్తామని పేర్కొన్నారు. తమకు అందరూ సహకరాలు అవసరమని వెల్లడించారు.అనంతరం బీజేపి నాయకులు మాట్లాడుతూ తమ విధికి వన్నె తీసుకుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుండి ఏదైనా




పథకాలు ఏవైనా అందియ్యడానికి స్థానిక ఎమ్మెల్యే చొరవతో తప్పకుండా ప్రభుత్వ ప్రతి ఫలాన్ని చేకూర్చేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,తాటివార్ రమేష్,వరగంటి జీవన్,గ్రామ ఉప సర్పంచ్ సాయి, బీజేపి మండల సోషల్ మీడియా కన్వీనర్ దర్బార్ నరేష్,విట్టల్, దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు

## - ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం-దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు:జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజాదర్బార్): ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని , పదవ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని, దివ్యాంగుల విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన 'మండల సభ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, సామాజిక భద్రత, మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు. గతంలో కేవలం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారని, ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహారం కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. దివ్యాంగులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, వారి సౌకర్యార్థం మోటరైజ్డ్ వాహనాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు.రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని, దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవత్సరాల వరకు స్థిరంగా, నికరంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటలుగా పప్పు దినుసులను కూడా సేద్యం చేసుకోవచ్చని, దానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు. ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రి గట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని, దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు. నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. మల్లంపల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి , ఎంపీఓ, తాసిల్దార్, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కార్తికేయ కళాశాల ప్రభంజనం


## గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులతో తిరుగులేని విజయం




ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అత్యుత్తమ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఏకైక కళాశాల. ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం రోజు విద్యాశాఖ ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలను వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగులేని విజయం సాధించిన ఏకైక కళాశాలగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని కార్తికేయ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం (బైపీసీ) లో ఓరుగంటి మనిషా 992/1000, 2658238705, చిలుకూరి ఇందు 981/1000, 2658238726, (ఎంపీసీ) లో దుద్దీ ప్రియమణి 990/1000, 2658236843, ఉల్లింతల మానస 986/1000, 2658238053, (సీఈసీ) లో వేదారం దీప్తి 967/1000, 2658236647, మైలరం యామిని 966/1000, 2658238174. ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ) లో దొంతరమోని దీక్షిత 466/470, 2658141787, కంబాలపల్లి భావన 465/470, 2658141702, (బైపీసీ)లో ఆయేషా నూరైన్ 429/440, 2658142411, జక్రియ నూరైన్ 429/440, 2658142142, (సీఈసీ) లో మూలి వైష్ణవి 483/500, 2658140613, గూడెంల ఉషశ్రీ 483/500, 2658140586. మార్కులు సాధించి కళాశాలలో రాష్ట్రస్థాయిలో స్థానాలను కైవసం చేసుకున్నారు. ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం చాలా గర్వంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కార్తికేయ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వించదగ్గ విషయం. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో మా కార్తికేయ కళాశాల రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధిస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కళాశాలకు తిరుగు లేదని చెప్పుకోవడానికి గర్వంగా ఉందని అన్నారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులందరినీ శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించి ఘనంగా సత్కరించామని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నంలో ఎదురులేని ర్యాంకులను సాధిస్తూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకుని 2026 ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులను సాధించిన ఏకైక కళాశాలగా "కార్తికేయ జూనియర్ కళాశాల" నిలిచింది అని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంది అని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో విద్యాపీఠ్ విద్యార్థుల ప్రభంజనం




నార్కట్ పల్లి ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్) సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో నార్కట్పల్లిలోని శ్రీ విద్యాపీఠ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం ప్రకటించిన ఫలితాలలో పాఠశాలకు చెందిన నడ్డి జతిన్ యాదవ్ 493 మార్కులతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. వై మానస 483, డి కారుణ్య 478, వై.సాయి గణేష్ 477, కె భార్గవి రెడ్డి 473 మార్కులతో పాఠశాల ప్రతిభను చాటారు. 113 విద్యార్థులు పరీక్ష రాయగా 100% ఉత్తీర్ణతతో పాఠశాల గౌరవాన్ని నిలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బిట్రా సుస్మిత విద్యార్థులను అభినందించారు. యాజమాన్యం ఉపాధ్యాయుల నిరంతర కృషి, విద్యార్థుల పట్టుదల వెరసి జిల్లా మొదటి ర్యాంకు సాధించారని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం శ్రీ విద్యాపీఠ్ యాజమాన్యం నూతన ప్రణాళికలను అమలు పరుస్తూ విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. మున్ముందు భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మంగపేట. ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురంలో రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఉపాధి హామీ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ప్రారంభించి మాట్లాడారు. రైతులు మధ్య దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం నిర్దేశించిన సంస్థల నుంచే పండించిన వారి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగపేట తాహాసిల్దార్ తోట రవీందర్, మంగపేట మాజీ ఎంపీపీ పచ్చ శేషగిరిరావు, మంగపేట మాజీ ఎంపీటీసీ మండవ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చింత పున్నారావు, రైతులు బూరచందనం, పానుగంటి రమణయ్య రాజేష్, జి కిషోర్. బి నాగేష్. పంజాల హరిబాబు, పి హనుమంతరావు, టి హరిబాబు, రాఘవులు, రాకేష్, బి యాదగిరి, బి వెంకన్న, ఓరుగంటి పిచ్చయ్య, నాగరాజు, సుధాకర్ ల తో పాటు కొనుగోలు కేంద్రం ఇన్చార్జి అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలి - అదనపు కలెక్టర్ చంద్రయ్య.



దండేపల్లి,ఏప్రిల్ 16 (ప్రజా దర్బార్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. గురువారం దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల నుంచి అభ్యర్థనలు స్వీకరించాలని, వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని,గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించి, తాగునీరు, పారిశుధ్యం మరియు విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రెవెన్యూ, పంచాయతీరాజ్, మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలనను విజయవంతం చేయాలని కోరారు.?ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, పాలనను ప్రజల చెంతకు తీసుకెళ్లడమే ప్రగతి ప్రణాళిక ప్రధాన ఉద్దేశమన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాలును అధిగమించి, గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి దుర్గప్రసాద్,తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, ఎఓ గోర్ల అంజీత్ కుమార్, ఎంఈఓ మంత్రి రాజు,జిల్లా సమైక్య అధ్యక్షురాలు అల్లంల అనిత,దండేపల్లి సర్పంచ్ అజ్మీర రాజేశ్వర్ నాయక్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి కరెంట్ కోతలు.. గోడకొండ్లలో ప్రజల ఆగ్రహం

## చింతపల్లి ఏఈ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు




చింతపల్లి ఏప్రిల్ 16 (అక్షర రేఖ) చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామంలో విద్యుత్ సరఫరా పూర్తిగా అవ్యవస్థగా మారింది. కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వ్యాపారవేతలు తీవ్రంగా నష్టపోతున్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో కూడా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం వల్ల దుకాణాలు, చిన్న వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోతలు విధించడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని చూపిస్తోంది. ముఖ్యంగా చింతపల్లి ఏఈ ఫోన్ ఎత్తకపోవడం, ప్రజలకు సరైన స్పందన ఇవ్వకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించకపోతే పరిస్థితి మరింత విషమించనుందని, రాత్రి సమయాల్లో అకస్మాత్తుగా కరెంట్ కోతలు విధించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

# తులం బంగారం పై ప్రభుత్వం పై ఆగ్రహం

### కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



ప్రజాదర్బార్, బాలాపూర్, ఏప్రిల్ 16: మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి పరిధిలోని జల్పల్లి సర్కిల్ ప్రీమియం ఫంక్షన్ హాల్ లో 360 మంది కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను మర్చిపోయిందని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులు తులం బంగారం హామీ గురించి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత హామీలతోఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన ఒక్క మహిళ కైనా తులం బంగారం అందలేదని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చడమే ప్రథమ కర్తవ్యం గా పాలన సాగిస్తూ ఉచిత పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఇచ్చిన హామీల్లో కళ్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ పథకాలతో పాటు తులం బంగారం హామీ ఇప్పటికీ అమలు కాలేదని అదేవిధంగా నిరుపేదలకు ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో పారదర్శకత పాటించాలని ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి కేటాయించాలని కోరారు. అదేవిధంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కెసిఆర్ పాలనలో మహిళలు బిందెలతో బయటకు పోకుండా మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చి ఇంటింటికి నల్ల ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని దాన్ని తూట్లు పొడుస్తూ వారానికొక్కసారి కూడా మంచినీటిని వదలడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నీటి సమస్యను తీర్చాలని వేసవిలో ప్రజలకు నీటి ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని మంచి నీటిని మిషన్ భగీరథ నీళ్ళు ప్రతి రోజు వదలాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవి, జల్పల్లి సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్, జల్పల్లి మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ షేక్ అఫ్జల్, మాజీ ఎంపీటీసీ జనార్ధన్, నాయకులు సయ్యద్ పటేల్, కైసర్ బాము తదితరులు పాల్గొన్నారు.

# దంతనపల్లి చిన్న స్వామికి దళితరత్న అవార్డు

## హైదరాబాదులోని రవీంద్రభారతిలో అవార్డు అందజేత



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్16(ప్రజాదర్బార్):నవభారత నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్ర భారతి హైదరాబాదులో ఏర్పాటు చేసిన జయంతోత్సవ కార్యక్రమంలో దళిత మాష్టీ సామాజిక వర్గానికి చెందిన 'దంతనపల్లి చిన్న స్వామికి దళిత రత్న' అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా దంతెనపల్లి చిన్న స్వామి మాట్లాడుతూ దళిత రత్న అవార్డు నాలో కొత్త ఉత్తేజాన్ని నింపిందని,దళిత సామాజిక వర్గ అభివృద్ధితో పాటు వారిని చైతన్య పరచినందుకుగాను అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు.ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని, దళితుల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తానని చిన్నస్వామి తెలిపారు.ఈ అవార్డుకు ఎంపిక చేసిన గౌరవ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,ఎస్సీ కార్పొరేషన్ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ డా.. అల్లిబిల్లి మహేందర్,దొమ్మటి సుదర్శన్ బాబు,వైస్ ప్రెసిడెంట్ బైరి వెంకటేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు జూపాక ఉమామహేశ్వర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాల రాజేశం,గ్రామ శాఖ అధ్యక్షులు తాండ్ర రాజేష్,కుల బాంధవులు,మిత్రులు,శ్రేయోభిలాషులు, దంతనపల్లి చిన్నస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు,శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మాష్టి కుల రాష్ట్ర కన్వీనర్ ఇటుకల బిక్షపతి,ప్రధాన కార్యదర్శి దర్శనం వెంకటయ్య,జోనల్ ఇన్చార్జి దర్శనం నరసింహ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాస్తికుల సంఘ అధ్యక్షులు దంతనపల్లి ధర్మయ్య,కుల పెద్దలు దంతనపల్లి గోపి రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల 'మద్యం' పాలు.. పంకెన బడి ప్రహరీ గోడ 'మంటల' పాలు!

## గల్లీ గల్లీలో బెల్ట్ షాపుల హవా.. నిద్రపోతున్న ఎక్సైజ్ శాఖ!





(పలిమెల ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలంలోని ప్రతి పల్లెలోనూ మద్యం ఏరులై పారుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి, అనుమతులు లేకపోయినా బెల్ట్ షాపులు యథేచ్ఛగా దందా సాగిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం మందుబాబులకు వరంగా మారితే, సామాన్య ప్రజలకు శాపంగా పరిణమిస్తోంది. ?విద్యాలయమా? మందు బాబుల నిలయమా?వ ండలం లోని పంకెన ప్రభుత్వ పాఠశాల దగ్గర నెలకొన్న దృశ్యాలు చూస్తుంటే ఇది విద్యా సంస్థా లేక మద్యం విక్రయ కేంద్రమా అనే అనుమానం కలుగక మానదు. పాఠశాల గేటు వద్దే ఖాళీ మద్యం సీసాలు, డిస్పోజబుల్ గ్లాసులు గుట్టలుగా వేసి మంట్ట పెడుతున్నారు. మంటలు వేస్తుండటంతో బడి గోడలు నల్లగా మారి వికృతంగా కనిపిస్తున్నాయి. విద్యార్థులపై ప్రభావం: ఉదయాన్నే పాఠశాలకు వచ్చే చిన్నారులు ఈ మద్యం సీసాలను, అపరిశుభ్ర వాతావరణాన్ని చూసి భయాందోళనకు గురవుతున్నారు. అధికారుల మౌనం.. అక్రమార్కుల కు ప్రోత్సాహం! గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తుతున్నా, యువత మద్యానికి బానిస అవుతున్నా అధికారులు కనీసం అటువైపు చూడటం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో మద్యం విక్రయాలు జరపకూడదు. కానీ పంకెనలో బడి గేటు ముందే మద్యం తాగుతున్నా ఎక్సైజ్ శాఖ పట్టించుకోకపోవడం వెనుక మర్మమేంటి? అని స్థానికులు సూటిగా




ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడైనా మేల్కొంటారా? అక్రమ మద్యం విక్రయాల వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాకుండా, సామాజిక విలువలు దిగజారుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి: పలిమెల మండలంలోని అక్రమ బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలి. పంకెన పాఠశాల పరిసరాల్లో పెట్రోలింగ్ నిర్వహించి, మందుబాబులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పాఠశాల పవిత్రతను కాపాడి, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## - టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి- అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రజాదర్బార్) ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కంది మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను ప్రజలకు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. కొందరు లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలను వెల్లడిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా,టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులకు రైతు భరోసాతో పాటు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మార్చి 6 నుంచి ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే శానిటేషన్, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఏప్రిల్ 2న గ్రామ సభలు




విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో పోలీస్ శాఖతో కలిసి రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సర్పంచులకు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూడటం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలో సివిల్ సప్లై స్ ద్వారా మూడు నెలల రేషన్ పంపిణీ జరుగుతోందని, ఇప్పటికే 80 శాతం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, అందుకు సర్పంచులు, ఎస్ హెచ్ జి మహిళలు సహకరించాలని కోరారు. ఈజీఎస్ కింద చేపట్టిన పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్, గ్రామపంచాయతీ, అంగన్వాడి కొత్త భవనాల పనులు వచ్చే రెండు నెలల్లో పూర్తి చేసేలా ఆయా సర్పంచులు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఐసి జిఎం తుల్జా నాయక్ , ఎంపీడీవో శ్రీనివాస్ , తహసిల్దార్ రవికుమార్ ,ఎంపీఓ మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళలు, రైతులు, మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఆడబిడ్డకు ఆనందం

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్ పేట ఏప్రిల్.16 ప్రజా దర్బార్ :కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఒక్క ఆడబిడ్డలకు ఆనందదాయకమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు గురువారం మోమిన్ పేట మండల కేంద్రంలో రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 88 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు మొత్తము 88 లక్షల 10వేల ర208 రూపాయల కళ్యాణ లక్ష్మి,, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ ముందుకు వెళ్తున్నామన్నారు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా నిరుపేదల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, డిటిఎమ్ఆర్ఓ



సురేష్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, జిల్లా నాయకులు నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సుభాష్ గౌడ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సురేందర్, సర్పంచ్ అశోక్, మణెయ్య యాదవ్, సంగమేశ్వర్, వెంకట్ రెడ్డి, మహేందర్ చారి,మల్లారెడ్డి, ఏరాజ్ పాషా, సత్యనారాయణ గౌడ్, గిరి సింగ్, వెంకటయ్య, అప్సర్, జైపాల్, ఎజాస్ పటేల్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే పరిష్కారం వేసవిలో తాగునీటి సమస్య రాకుండా పరిష్కరించాలి

## -డిఆర్డిఓ శ్రీనివాస్ రావు

నర్సాపూర్ ఏప్రిల్ 16 ( ప్రజా దర్బార్): నర్సాపూర్ రైతు వేదికలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై అవగాహన సదస్సు గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వస్తే తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని, అదేవిధంగా ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని డిఆర్ డీఏ శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం నర్సాపూర్ లోని రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై మండల స్థాయిలో సర్పంచులకు, కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మండల తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, సీఐ జాన్ రెడ్డి ,ఎంఈఓ తారా సింగ్ ,ఏవో దీపిక, ఐకెపి ఎపిఎం సంగమేశ్వర్, విద్యుత్ ఏఈ రామ్మూర్తి ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావుము ఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో దోమల నివారణకు గాను మరుగు కాలువల పరిశుభ్రత చేయాలని, అదేవిధంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అందుకు 90 వేల బిల్లు వస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనందున ఇల్లు నిర్మించుకునేలా అధికారులు చూడాలన్నారు. అదేవిధంగా ప్రైమరీ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహార పథకం జూన్ 2న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు




చేస్తుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. ఈ మేరకు నర్సాపూర్ లోని మహిళా సంఘాలకు రుణ పంపిణీలో జిల్లాలో నర్సాపూర్ రెండో స్థానంలో ఉందన్నారు. రేషన్ కార్డులు లేని వారు అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు తమ శాఖ పరంగా చేస్తున్న సేవలను ఆయా శాఖల అధికారులు తమ శాఖ తరపున చేస్తున్న పనుల వివరాలను సేవలను సభ్యులకు తెలియజేశారు. అంతేగాక ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా దుకాణాల్లో వసూళ్ల దందా ...? అధికారులా.....? అణాధికారులా....?

చంద్రుగొండ ఏప్రిల్ 16 ప్రజా దర్బార్ చంద్రుగొండ మండలంలో ఇటీవల కిరాణా దుకాణాల్లో దుకాణ యజమానుల దగ్గర నుంచి అధిక మొత్తంలో వసూలు జరిగాయని పుకార్లు వినిపిస్తున్నాయి . వివరాల్లోకి వెళ్తే చంద్రగొండ మండలంలోని కిరాణా షాపులు నిత్యవసర సరుకులు అమ్మే యజమానుల దగ్గర మేము ప్రభుత్వ అధికారులు మనీ మీరు లెక్కలు పత్రాలు చూపించాలని చూపించని పక్షంలో నగదు ఇస్తే సరిపోతుందని సుమారు కొన్ని లక్షల రూపాయలు యజమానుల దగ్గర వసూలు చేశారు అని విషయం గత రెండు రోజులు క్రితం వెలుగులోకి వచ్చింది. మండలంలో ఉన్న చుట్టుపక్కల గ్రామాల లో ఉన్న అన్ని దుకాణాల దగ్గర నుంచి భారీగా వసూలు చేసినట్లు కొంతమంది యజమానులు బోరున విలపిస్తున్నారు. ఇవ్వని పక్షంలో దుకాణాన్ని మూసివేస్తామని కేసులు కూడా నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపిస్తున్నారు . అసలు ఈ వసూళ్లకు పాల్పడింది అధికారులా .. అనధికారులా ..అని కూడా కొంతమంది యజమానులకు తెలియడం లేదు. వచ్చారు బెదిరించారు ఇచ్చాము అని తీవ్ర దుఃఖంతో విలపించారు. గత వారం రోజుల నుంచి దుకాణాలపై తనిఖీలు జరుగుతున్న అవి నిజమైన తనిఖీలా... లేక అధికారులమని చెప్పి వసూలు చేశారా.. నిజమైన తనిఖీలు అయితే ఒక్కరు కూడా పట్టుబడకపోవడం గమనార్హం. మండలంలో కొంతమంది దుకాణ యజమానులు అవినీతికి పాల్పడుతున్నట్లు ఎక్కువ మొత్తంలో నకిలీ సరుకులను దిగుమతి చేసుకుంటూ బిల్లులను చూపించకుండా చేయడం పట్ల మిగతా చిన్న చిన్నదుకాణ



యజమానులపై భారం పడింది. ఇదంతా మండల అధికారుల కనుసన్నలపై జరిగిందా ? వారికి తెలియకుండా ఇదంతా జరుగుతుందా అన్న అయోమయంలో దుకాణా యజమానులు ఉన్నారు. అసలు వసూలు చేసింది నిజమైన అధికారులా లేక అనధికారులా ఇలా చేయడంపై కొంతమంది యజమానులు మండలంలో ఉన్న అధికారులపై మండిపడుతున్నారు. మరలా నిజమైన అధికారులు వస్తే మరి కిరాణా దుకాణదారులు ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని భయాందోళనలు పడుతున్నారు. గుట్టు చప్పుడు కాకుండా ఇలా వసూలు చేస్తున్న వారిపై అక్రమంగా సరుకులను నిల్వలు చేస్తు నకిలీ సరుకులు ను ప్రజలకు అంట కడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జడ్పీహెచ్‌ఎస్ స్థలానికి పూర్తి రక్షణ కల్పించాలి - సిఎస్ఆర్ నిధులతో హై స్కూల్ భవనం నిర్మించాలి

## - అన్యాక్రాంతమైన 9 గుంటల పాఠశాల స్థలాన్ని స్వాధీన పరుచుకోవాలి తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ, పూర్వ విద్యార్థుల డిమాండ్

పటాన్ చెరు, ఏప్రిల్ 16, (ప్రజాదర్బార్) జడ్పీహెచ్ఎస్ పటాన్ చెరు పాఠశాల స్థలాన్ని రక్షించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ, పూర్వ విద్యార్థుల డిమాండ్ చేశారు. ఇటీవల పాఠశాల కాంపౌండ్ వాల్ తో పాటు పాత భవనాన్ని కూల్చి వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ మరియు పటాన్ చేరు పాఠశాల పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం పటాన్ చెరు లోని ఫ్రీడం పార్కు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఆర్డిఓ కు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర సహ అధ్యక్షుడు వై.అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎమ్.సోమ శేఖర్, మాజీ శాసన సభ్యుడు సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, కాంగ్రెస్ మాజీ నగర అధ్యక్షుడు నరసింహ రెడ్డి, పూర్వ విద్యార్థులు బైండ్ల కుమార్, శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల పాటు ఉన్నత పాఠశాలగా వెలుగొంది వేలాది మంది విద్యార్థులను తీర్చి దిద్దిన ప్రభుత్వ పాఠశాల స్థలానికి ఇలాంటి దుస్థితి రావడం శోచనీయమన్నారు.13 ఏళ్ల క్రితం పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని విద్యార్థులను తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాల భవనానికి తరలించి, ఇన్నేళ్ళయినా నూతన భవనం నిర్మించకుండా ఇరుకైన ఆటస్థలం లేని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోనే ఉన్నత పాఠశాలను కొనసాగించడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీమ్ కోర్టు అనుమతితో నిర్మించిన ప్రహరీ గోడను రాత్రికి రాత్రి కూల్చివేయడం చాలా దారుణమని అన్నారు. ప్రభుత్వం బాధ్యత తీసుకుని సుప్రీం కోర్టులో సమర్థుడైన లాయర్ ను నియమించి ఆ స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని కోర్టు అనుమతితో కాంపౌండ్ వాల్ నిర్మించినట్టే అదే స్థలంలో సిఎస్ఆర్ నిధులతో హై స్కూల్ భవనాన్ని నిర్మించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆక్రమించి గుడారాలు ఏర్పాటు చేసుకున్న తొమ్మిది గుంటల పాఠశాల స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా పరిరక్షణ కమిటీ మరియు




టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎమ్.సోమ శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, టీపీటీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, టీపీటీఫ్ జిల్లా నాయకులు రాజారెడ్డి, సంజీవయ్య, అశోక్, నాసర్ పటేల్, శ్రీనివాస్ చారి, ప్రకాష్ రావు, మల్లికార్జున్, జనార్దన్, రాజు సంతోష్ గోవింద్ రెడ్డి, విద్యాసాగర్, పోచయ్య, జయరామ్ రెడ్డి టిఎస్ఈసి నాయకులు లక్ష్మి, మానస, శ్రీధర్మహేంద్ర, టిఎస్ఈసి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.ముత్యాలు, ఆర్వీఎస్ రవి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బెజగం శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాజశేఖర్ రెడ్డి, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్, జిల్లా బిజెపి నాయకుడు మురళీధర్ వర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగసాని నరేష్ కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోల్కూరు నరసింహ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ఆదిత్య రెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఉప్పరి రమేష్, కాసాల సుధాకర్, పూర్వ విద్యార్థి విభాగం కొండా మనోహర్, కొండా లక్ష్మణ్, ఏక్తా 86 బ్యాచ్ అధ్యక్షుడు షాపూరం జయరాం రెడ్డి , శ్యామ్, డప్పు యాదయ్య, కాసాల నర్సింగరావు, మనం పత్రిక జర్నలిస్ట్ న్యాయవాదులు అంగడి బాలరాజ్, విజయ్, రామ్మోహన్, పూర్వ విద్యార్థులు కే రామ్ రెడ్డి, సరస్వతి, పద్మావతి, రాజేశ్వరి, కొండయ్య, శేషాద్రి, రామచంద్రుడు, బిట్టు, శివ యాదవ్, విష్ణు వివిధ సంవత్సరాల బ్యాచ్లకు చెందిన పూర్వ విద్యార్థులు కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి, పత్రికా విలేకరులు, రాజకీయ నాయకులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమ్మెకు బిఎంఎస్ మద్దతు

ప్రజాదర్బార్, కరీంనగర్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికుల సమ్మె శిబిరాన్ని భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేసి గత తొమ్మిది రోజులు నిరోధక సమ్మె నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు బి ఎం స్ పక్షాన సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్హత కనుగుణంగా వారికి గ్రేడ్స్ కేటాయించాలని, కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమ్మెను విరమించాలని లేనిపక్షంలో టెర్మినేట్ చేస్తామని కార్మికులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు కార్మికులు ఎటువంటి భయాందోళనకు




గురికావాల్సిన అవసరం లేదని బిఎంఎస్ కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం- మండల సభల ప్రధాన ఉద్దేశం

## గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్......



కొల్చారం,ఏప్రిల్ 16: ( ప్రజా దర్బార్ ) ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడమే మండల సభల ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ స్పష్టం చేశారు. గురువారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లోప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు.గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలుమెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసాచారి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఎంపీడీవో, రఫీక్ ఉన్నిసా,సర్పంచ్ లు దేవన్న గారి శేఖర్, నాయిని వెంకట్ గౌడ్ (గజిని) కన్నెబోయిన గీతా రమేష్, సాదుల స్వప్న ఊశయ్య, నెల్లి సంగమేశ్వర్, మధుసూదన్ రెడ్డి, దయాకర్ గౌడ్, ఏవో శ్వేత, మండల విద్యాధికారి ఉమారాణి, ఎస్ ఐ మహమ్మద్ మోహినుద్దీన్, డాక్టర్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

## - ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి-కోతుల బెడదను నివారించాలి-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్




ప్రజాదర్బార్, కరీంనగర్ :కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి త్వరితగతిన కొనుగోలు వేగవంతం చేయాలని, కోతుల బెడదను శాశ్వతంగా నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలమైన చట్టాలు, శాసన నిర్ణయాలు చేస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని కొత్త చట్టాలు ముమ్మాటికి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలన్నారు. గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, విబిజీ రాంజీ పథకాన్ని తెచ్చారని ఈ చట్టం ఉపాధి కూలీల పొట్ట కొట్టే విధంగా ఉందన్నారు. రైతు వ్యతిరేక విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని తెచ్చారని, ఈ చట్టాలతో రైతు మెడపై ఉరితాడు బిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీలు ఎత్తివేసి, ఉచిత విద్యుత్ రద్దు చేసే కుట్రలో భాగమేనన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ఎప్పుడు లేనంతగా పెరిగిపోయిందన్నారు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు రెట్టింపు ఆదాయం సమకూర్చాలన్నారు. సీటు ప్లస్ 50% లెక్కగట్టి మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నార న్నారు.మతోన్మాద ఏజెండాతో మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెచ్చే కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థలైన సిబిఐ, ఐటీ, ఈడి ఎన్నికల కమిషన్ తమ జేబు సంస్థలుగా బిజెపి వాడుకుంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగాల కార్మికుల పై నిర్బంధ కాండ కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరమైనట్టు ముందస్తు అరెస్టులు చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే అక్రమ అరెస్టు లేనా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు బస్సు ఫ్రీ తప్ప ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు కాలేదు అన్నారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, బాలికలకు స్కూటీలు, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్, తదితర హామీలు నేటికీ నెరవేర్చలేదన్నారు. రాబోయే కాలంలో స్థానిక సమస్యలపై ఇంటింటికి వెళ్లి అధ్యయనం చేసి వాటి పరిష్కారం కై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రతి రోజు కోతుల దాడులతో అనేకమంది ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పంటలను ధ్వంసం చేస్తూ రైతులను ఆర్థికంగా నష్టం చేస్తున్నాయన్నారు. కోతుల బెడదను శాశ్వతంగా నివారించే పరిష్కార మార్గాలు వెతికి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల దాహార్తి తీర్చే చలివేంద్రాలు, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, గేరా రాజకుమారి, గడ్డం శోభన్, బైరం సమ్మయ్య, సిహెచ్ రామస్వామి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులవుతున్న ఎన్సీసీ క్యాడెట్లకు ఘన వీడ్కోలు

## - శిక్షణ పూర్తిచేసుకుని లెఫ్టినెంట్ హోదా పొందిన ఏఎన్ఓ అజయ్ కుమార్ కు సత్కారం



పటాన్ చెరు, ఏప్రిల్ 16, (ప్రజాదర్బార్): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టభద్రులవుతున్న ఎన్.సీ.సీ. క్యాడెట్లకు గురువారం హృదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గీతంతో పాటు, దేశానికి వారు అందించిన ఆదర్శప్రాయమైన సేవ, అంకితభావం, క్రమశిక్షణలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు పట్టభద్రులవుతున్న క్యాడెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్.సీ.సీ. శిక్షణ యొక్క నిజమైన విలువ కేవలం 'సి' సర్టిఫికేట్ సంపాదించడం వరకే పరిమితం కాదని చెప్పారు. 'ఇది మీకు స్థైర్యం, క్రమశిక్షణ, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అందిస్తుంది. ఈ గుణాలే దేశానికి అర్థవంతంగా సేవ చేసేందుకు మీకు మార్గదర్శకంగా ఉంటాయి' అని అన్నారు. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ గౌరవ అతిథులుగా హాజరై, పట్టభద్రులవుతున్న క్యాడెట్ల అంకితభావాన్ని, వారి సేవను ప్రశంసించారు. ఈ సందర్భంగా, అసోసియేట్ ఎన్.సీ.సీ. ఆఫీసర్ (ఏ.ఎన్.ఓ) లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ తన శిక్షణను విజయవంతంగా పూర్తిచేసి, లాంఛనంగా ఆ హోదాను స్వీకరించినందుకు అతిథులు ఆయనను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో, పట్టభద్రులవుతున్న క్యాడెట్లు తమ ఎన్.సీ.సీ. ప్రస్థానం ఎంత గొప్పదో పంచుకోగా, జూనియర్ క్యాడెట్లు తమ కృతజ్ఞతలు, అభినందనలను తెలియజేశారు. పట్టభద్రులవుతున్న క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు.ఎన్.సీ.సీ. విజయాలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రత్యేకంగా రూపొందించిన వీడియో, అలాగే మరపురాని క్షణాలను చిత్రీకరించిన ఆడియో-విజువల్ ప్రజెంటేషన్, ఈ కార్యక్రమానికి గత స్మృతులను జోడించాయి. క్యాడెట్లు ప్రదర్శించిన శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు, ఆసక్తికరమైన కార్యకలాపాలు ప్రేక్షకుల మన్ననలను పొందాయి. సీనియర్ క్యాడెట్ల వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# వేసవి వేడి నివారణ చర్యలు పాటిస్తూ ధాన్యంను సేకరించాలి :జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్) ఏప్రిల్ 16, 2026: ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్ర వడగాలులు, ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, సేకరణ పనులను నిర్వహించే సిబ్బంది రక్షించడానికి నిర్దిష్ట చర్యలను తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, మంచిర్యాల, గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్ వంటి జిల్లాలలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం అత్యవసర హెచ్చరికను జారీ చేసిందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు, హమాలీలకు వడదెబ్బ తగలకుండా నివారించడానికి చల్లటి తాగునీరు, మజ్జిగ, ఓ.ఆర్.ఎస్. అందించే "చలివేంద్రాలను" ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రతతో వడదెబ్బకు గురి కాకుండా రైతులు తమ ధాన్యాన్ని ఉదయం 11 గంటల లోపు / సాయంత్రం 4 గంటల తర్వాత తీసుకువచ్చేలా ప్రోత్సహించాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల మధ్య కాలంలో ధాన్యం దించడం, తూకం వేయడం వంటి శారీరక శ్రమతో కూడిన బహిరంగ పనులను పరిమితం చేయాలని, రైతులు ఎండలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి, ఖచ్చితమైన టోకెన్ / అపాయింట్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ఐస్ ప్యాక్‌లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక థర్మామీటర్లు కలిగిన ప్రథమ చికిత్స కిట్లు తప్పక అందుబాటులో ఉండాలని తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం / 108 అంబులెన్స్ సేవకు సంబంధించిన సంప్రదింపు వివరాలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించేలా అధికారులు, పర్యవేక్షకులకు తగిన శిక్షణ ఇవ్వాలని, కళ్లు తిరగడం / వికారం కలగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, గందరగోళం / తీవ్రమైన అలసట లక్షణాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. వడదెబ్బకు గురైన వారిని ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు దాహం వేయకపోయినా తరచుగా నీరు త్రాగాలని, టీ / కాఫీకి దూరంగా ఉండాలని, తలను కప్పుకోవడానికి గొడుగులు, టోపీలు / దూది తువ్వాళ్లను వినియోగించాలని, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని తెలిపారు. ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి మజ్జిగ, నిమ్మరసం వంటి వాటిని వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. రైతులు ఎద్దుల బండ్లపై వస్తుంటారని ఈ క్రమంలో జంతువుల కోసం ప్రత్యేక నీడ ఉన్న ప్రదేశాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పశువులలో వేడి ఒత్తిడిని నివారించడానికి, వాటి తొట్టెలలో తాజా, చల్లని నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో తీవ్రమైన వేడి కారణంగా, అకస్మాత్తుగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, ఈ సందర్భంలో వరి తడవకుండా నివారించడానికి టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మరి దాన్యం కొనుగోలు ప్రక్రియను ఇలాంటి అవాంతరాలు, అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చొరవతో మంజీర నీటి విడుదల



కొల్చారం, ఏప్రిల్ 16: ( ప్రజా దర్బార్ ) నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చొరవతో సింగూర్ నుండిమంజీరా నీటి విడుదల కావడం జరిగిందని రైతులంతా ఎమ్మెల్యే కు రుణపడి ఉంటారని పైతర సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యబన్న గారి రవితేజ రెడ్డి అన్నారు. కొల్చారం మండలం పైతర చెక్ డ్యామ్ వద్ద పైతరగ్రామ సర్పంచ్ గ్రామ రైతులతో కలిసి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతనెల 20వ తేదీన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని అసెంబ్లీ లో మాట్లాడారు. మార్చి 23వ తేదీ సింగూర్ నుంచి నీటిని విడుదలకు ఆదేశాలు వచ్చినప్పటికి మంజీరా బ్యారేజీ వద్ద నీటిని అడ్డగించడంతో కొంతమేరా పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఎమ్మెల్యే నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా మంత్రి దామోదర్ రాజానర్సింహా వే0నరేందర్ రెడ్డి ల తో మాట్లాడంటంతోపాటు ముఖ్య ఆదికారులతో మాట్లాడటం జరిగిందాన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి బహి రంగా లేఖ రాసిన తర్వతనే మంజీరా బ్యారేజి నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగానే మంజీరా నీరు విడుదల అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పైతర గ్రామ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి మల్లేశం, మాజీఉపసర్పంచ్ సుధాకర్, మురలి గౌడ్,మాజీ ఎంపీటీసీ ఆదాము ఎల్లయ్య, సొసైటీ డైరెక్టర్ జీవయ్య,వార్డు సభ్యులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆమనగల్లు మండల స్థాయి అన్ని శాఖల సమన్వయంతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కేఎన్ఆర్





ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా దర్బార రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లోని లక్ష్మీ గార్డెన్స్ లో 99 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలు వాటి నిర్వహణ కార్యక్రమాలు ఎలా జరిగాయి వాటిని సమన్యంగా ప్రజా ప్రతినిధులు సర్పంచులు యువజన సంఘాలు పోలీస్ శాఖ ఐసిడిఎస్ మండల అభివృద్ధి శాఖ ఇందిరా కాంతి పథకము అన్ని శాఖలు నిర్వహించేట్టినటువంటి, విద్యాశాఖ మండల స్థాయి సమావేశంలో కల్వకుర్తి శాసనసభ్యులు హాజరై అన్ని శాఖల సామాన్యంతో ఏ కార్యక్రమంలో నిర్వహించినారు ఆ కార్యక్రమాల్లో ఆయా శాఖ అధికారులు పౌష్టికాహారం ఆరోగ్యం ఎలా ఉండాలో ప్రాక్టికల్ గా ఆకుకూరలు మంచి ఆహారం పాలు గుడ్లు పప్పులు ఇచ్చే ఆరోగ్యశాఖ తరఫున ఇప్పుడున్న వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా ఎండలో ఎక్కువ తిరగకుండా వారికి అనుకూలంగా గ్లూకోస్ పౌడర్ ను ప్రజలకు ఆరోగ్య శాఖ వాళ్ళు అందుబాటులో ఉంచాలని ఆశ వర్లకు ఆశ వర్కర్లకు ఇంటింటికి వెళ్లి కచ్చితంగా వడదెబ్బ నుండి కాపాడడానికి పారసిటిమల్ గ్లూకోస్ పౌడర్ ఐరన్ టాబ్లెట్స్ ఇంటికి వెళ్లి ఇవ్వాలని బీపీ షుగర్ ఉన్న వాళ్లకు కూడా ఆశ వర్కర్లు కచ్చితంగా ఇంటింటికి వెళ్లి వారికి ఇచ్చినట్లయితే ఆరు ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేవారు అవుతారని కచ్చితంగా ట్రాఫిక్ పోలీస్ వాళ్ల అంతరాయం కలవకుండా ద్విచక్ర వాహనవాదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి రోడ్డు నిబంధన ఉల్లంగించకుండా తగు జాగ్రత్తలు తీసుకొన వల్లనే అన్ని శాఖల సమయం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివిధ శాఖలు ఏర్పాటు చేసినటువంటి స్థాలను తిలకించడం జరిగినది కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యాట గీత గూడూరు భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ప త్యా నాయక్ రామ్ నుంతల సర్పంచ్ శ్రీను నాయక్ పోలపల్లి సర్పంచ్ వెంకటయ్య సింగంపల్లి సర్పంచ్ సత్యనారాయణ సర్పంచి కొప్పుల యాదయ్య యువకులు మండల అభివృద్ధి అధికారి మాధురి ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు కమిషనర్ శంకర్ ఎంఈఓ పాండు తహసిల్దార్ మహమ్మద్ ఖాద్రి వెలుగు ఏపిఎం సబితా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ



చిట్యాల ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్)చిట్యాల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో చిట్యాల అంగన్వాడి టీచర్లు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ఖర్చుతో తయారుచేసి స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గర్భిణీ బాలింతలకు అందించే పోషకాహారం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 3-6 సం.ల చిన్నారుల ప్రీస్కూల్ కార్యక్రమాల అంగన్వాడి కేంద్రాలలో అందించే సేవల గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్,ఎమ్మార్వో విజయకుమార్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ఎస్సై రవికుమార్,ఎంపీఓ కోటేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,సర్పంచ్ లు స్టాల్ లను సందర్శించి అంగన్వాడి టీచర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు

## - ఇంటి కోసం పురుగుల మందు తాగిన దళిత మహిళ సునీత కు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి - బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్



**మునగాల, ఏప్రిల్16(ప్రజా దర్బార్)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, చేయని పనులు చేసినట్టుగా అధికారుల చేత అంకెల గారడి చేస్తూ ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యక్షంగా ఎలాంటి లబ్ధి జరగలేదని మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమంతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ చేయని పనులు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటూ అధికారుల చేత సభలు సమావేశాలు పెట్టి అబద్ధపు ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన మండల స్థాయి సమీక్ష సమావేశంలో మండల పరిధిలోని తడువాయి గ్రామానికి చెందిన దళిత మహిళ కోట సునీత కలెక్టర్ సమక్షంలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం పేద ప్రజల సొంతింటి కల సహకారం కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. మండలంలోని పైలట్ గ్రామంగా తాడువాయి గ్రామంలో వందలాది ఇండ్లు మంజూరు చేసిన అధికారులు అన్ని అర్హతలు ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన సునీతకు ఇల్లు మంజూరు చేయడంలో రెండు సంవత్సరాల కాలంగా నిర్లక్ష్యం వహించడం వల్లనే నేడు ఆమె ఆత్మహత్యకు పాల్పడడానికి కారణం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే దళిత మహిళా సునీతకు మెరుగైన వైద్య సహాయం అందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామంలో గతంలో చోటు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల అవినీతి పైన ప్రత్యేక విచారణ నిర్వహించాలని, ఇంకా గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు నేటికీ ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కోళ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం రాష్ట్ర మహా సభలకు తరలి రాండి



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్ )**జిల్లా కేంద్రంలో ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగు ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం మహాసభలకు అన్నపురెడ్డిపల్లి మండలం నుండి రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకటరత్నం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు ఎన్నో సమస్యలతో బాధపడుతున్నారు అని వారందరికోసం ఈ సంఘం పని చేస్తుంది అని అన్నారు.రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలి అని యాసంగిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి రోజులు గడుస్తున్న ఇంతవరకు ఒక్క గింజ కూడా కాంట వేయలేదు అని వెంటనే ధాన్యం కొనుగోలు చేయకపోతే కొనుగోలు కేంద్రాల్లో రైతులతో కలసి నిరసన కార్యక్రమం చేపడతాము అని హెచ్చరించారు.రైతు కోసం జరిగే ఈ రాష్ట్ర మహా సభలకు అధిక సంఖ్యలో రైతులు వచ్చి రైతులు సమస్యలపై గళం విప్పి ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నర్సింహా






**మునగాల, ఏప్రిల్ 16(ప్రజాదర్బార్)**ప్రజల సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన మండల సభలో జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారులు గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సభలలో ప్రజా సమస్యలపై అందరూ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమం అందరికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గ్రామ, మండల వ్యవస్థ బలోపేతం అయ్యి వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు. సమస్య లేని గ్రామాలు ఉండవని, సమస్యను గుర్తించి సత్వరమే సమస్యకు పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో ఆలోచన చేసి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన అందరికి చేరాలని, చాలా మందికి ప్రభుత్వ పథకాలపై అవగాహన లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.200 కోట్లతో యాంగ్ ఇండియా స్కూళ్లను నిర్మిస్తుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం, ఇంటర్మీడియట్, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిట్ బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకుంటామని మద్యం తాగి వాహనాలు నడపమని తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.శిరీష, తహసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ సర్పంచ్ ప్రమీల ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత



**ప్రజా దర్బార్ మెట్పల్లి /ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించే లక్ష్యంతో "అరైవ్ – అలైవ్" కార్యక్రమం కొనసాగుతోంది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నాలుగవ రోజు గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యల నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన శిబిరంలో అనుభవజ్ఞుల

# వృద్ధురాలిని హతమార్చిన కిరాతకుడు అరెస్ట్...

## - రాజీవ్ నగర్ హత్య కేసును ఛేదించిన సిరిసిల్ల పోలీసులు... - పింఛన్ డబ్బుల కోసం కత్తెరతో పొడిచి హత్య.. - నిందితుడి నుంచి నగదు, డాక్యుమెంట్ల స్వాధీనం..

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 16, ప్రజాదర్బార్ ప్రతినిధి** సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును సిరిసిల్ల పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. మద్యం మత్తు, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ వ్యక్తి కన్నతల్లి లాంటి వృద్ధురాలిని అత్యంత పాశవికంగా హతమార్చిన ఘటన వివరాలను సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన గడీల రాజు (55) గత 15 ఏళ్లుగా సిరిసిల్లలోని రాజీవ్ నగర్‌లో నివాసం ఉంటూ కూలి పని చేస్తున్నాడు.

మద్యానికి బానిసైన రాజు, తన జల్సాలకు డబ్బులు సరిపోక దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో ఒంటరిగా ఉంటున్న కోన లక్ష్మి (75) అనే వృద్ధురాలి వద్ద పింఛన్ డబ్బులు, బంగారం ఉంటాయని గమనించి, ఆమెను చంపి అయినా సరే దోచుకోవాలని పథకం వేశాడు. ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం సుమారు 1.30 నుండి 3.30 గంటల మధ్య, లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో కత్తెరతో ఆమె ఇంట్లోకి వెళ్లిన నిందితుడు, బీరువాలో ఉన్న 2,000 నగదు, రెండు చీరలు సంచిలో వేసుకున్నాడు. ఈ క్రమంలో వృద్ధురాలు మేల్కొని గట్టిగా అరుస్తుండటంతో, చుట్టుపక్కల వారు వస్తారనే భయంతో తన వెంట తెచ్చుకున్న కత్తెరతో ఆమె గొంతు, మెడ భాగంలో విచక్షణారహితంగా పొడిచి చంపేశాడు .అనంతరం మృతదేహంపై ఉన్న బంగారు పోగుల కోసం ప్రయత్నించి, అవి రాకపోవడంతో కత్తెరతో ఆమె రెండు చెవులను కత్తిరించి తీసుకెళ్లాడు. ఆధారాలు దొరకకుండా ఉండేందుకు రక్తపు మరకలు అంటిన తన బట్టలను నిందితుడు తన ఇంట్లోనే తగలబెట్టాడు. మృతురాలి కుమారుడు కోన వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 2,000 రూపాయల నగదు, హత్యకు ఉపయోగించిన కత్తెర, మృతురాలికి చెందిన రెండు చీరలు, రెండు బ్యాంకు పాస్ బుక్కులు, ఆరోగ్యశ్రీ కార్డు మరియు హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు అధికారులను డిఎస్పీ అభినందించారు.

# భూదాన స్ఫూర్తి పాదయాత్ర ప్రారంభం

## -శివరాంపల్లి నుంచి పోచంపల్లి వరకు యాత్రకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శ్రీకారం - భూదాన ఉద్యమ 75 ఏళ్ల వజ్రోత్సవాల సందర్బంగా నిర్వహణ







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:**భూదాన ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవాల భాగంగా "భూదాన ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర"ను గురువారం ఘనంగా ప్రారంభించారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. వినోబా బావే ప్రారంభించిన భూదాన యజ్ఞానికి గుర్తుగా,ఏప్రిల్ 18న పోచంపల్లిలో జరిగే వజ్రోత్సవాలను పురస్కరించుకొని శివరాంపల్లి నుంచి పోచంపల్లి వరకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నారు.పోచంపల్లి మున్సిపాలిటీ,సంఘ మిత్ర సంస్థలు సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూదాన ఉద్యమం సమాజంలో సమానత్వం,సేవాభావం పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిందన్నారు.యువతలో సామాజిక స్పృహ పెంపొందించేందుకు ఈ యాత్ర దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వెదిరే రామచంద్ర రెడ్డి సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్, సంఘ మిత్ర సంస్థ చైర్మన్ తడక యాదగిరి తదితరులు,స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల సభలతో సమస్యల పరిష్కారంలి

## -సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా చర్యలు - అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సభలో ఆయన మాట్లాడారు.రెవెన్యూ, విద్యా,వ్యవసాయం,విద్యుత్,పంచాయతీ రాజ్ తదితర శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు.రైతులు యూరియా యాప్ వినియోగించుకోవాలని,ప్రజలు ప్రభుత్వ వైద్య సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు.సౌర విద్యుత్ ప్రోత్సహించడంతో పాటు గ్రామాల్లో ప్రతి పిల్లవాడిని పాఠశాలలో చేర్పించాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్,తహసిల్దార్ ఆంజనేయులు,జిల్లా వైద్యాధికారి మనోహర్ తదితర అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.



# పోచంపల్లిలో మండల స్థాయి సమీక్ష సమావేశం

## -ప్రజా పాలన--ప్రగతి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలాజీ గార్డెన్స్‌లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాల అమలు,శాఖల ప్రగతి, ప్రజల భాగస్వామ్యం అంశాలపై సమీక్షించారు.స్థానిక సమస్యలు,అభివృద్ధి ప్రాధాన్యతలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య,వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సాగునీరు, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అర్హులకు ప్యాడి క్లీనర్ యంత్రాలు పంపిణీ చేసి,షాదీ



ముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.



# విద్యుత్ లైన్ల కు అడ్డంగా ఉన్న భవనాలను యాజమాన్యులు స్వచ్ఛందంగా తొలగించాలని చెప్పిన

## - మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు



చండూరు ఏప్రిల్ 16( ప్రజా దర్బార్) గురువారం చండూరు పట్టణంలోని ప్రధాన రహదారి పై విద్యుత్ స్తంభాలు ( ఎలక్ట్రిక్ పోల్స్) అడ్డంగా ఉండటం వలన ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, వాటి తొలగింపుకు సంబంధించిన విషయమై సమగ్ర పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ డా,, కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దాశరధ, 10 వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, వార్డ్ ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది, విద్యుత్ శాఖ ాజు మరియు లైన్ మెన్ కలిసి ప్రధాన రహదారిపై పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ లైన్ల కు అడ్డంగా ఉన్న భవనాల యజమానులకు ఒక వారం లోపు ఆ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని స్పష్టంగా సూచించారు. గడువు లోపు తొలగించని యెడల మున్సిపల్ చట్టాల ప్రకారం మున్సిపల్ కార్యాలయం ద్వారా వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే ప్రజల భద్రత మరియు సౌకర్యం దృష్ట్యా ఈ చర్యలు చేపడుతున్నామని, అందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు జాగ్రత్తగా గమనించి, సూచనలను పాటించాలని కోరుతున్నారు.

# సమష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి – ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్



**చిట్యాల ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్)**ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చిట్యాల మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా ప్రతినిధులు అధికారులతో మండలస్థాయి సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు .ముందుగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు శాఖల వారిగా నివేదికలను ,వారు అందిస్తున్న సేవలు నిర్వహిస్తున్న విధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు .పలువురు సర్పంచులు గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ, రోడ్లు,పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, ఉపాధి కూలీల సమస్యలు, రైతు సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక అధికారినీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వం రాబోయే రోజుల్లో విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు చేయడం,కుటుంబ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి సేంద్రియ వ్యవసాయం వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుం దన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టబోయే పథకాల గూర్చి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఆ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేటట్టు అధికారు లు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తూ మండలం అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు.ఎస్సై రవికుమార్ రోడ్డు భద్రత,ప్రమాదాల నివా రణ,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గ్రామాలలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలపై వివరించారు.అంతకు ముందు ప్రభుత్వ నివేదికను ప్రజా ప్రతినిధులు అధికారులకు ప్రత్యేక అధికారి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి,ఎమ్మార్వో విజయకుమార్, ఏఎంసి చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,ఎస్సై రవికుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాని షరీఫ్,ఎంపీఓ కోటేష్,పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాటం వెంకటేశం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహ,సర్పంచులు,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# బృందావనం రోడ్డు బ్రిడ్జ్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి



**కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 16 ప్రజా దర్బార్**ఇటీవల కాలంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బృందావనం బ్రిడ్జి మలుపు ప్రదేశాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజుసుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావనం బ్రిడ్జ్ మలుపు వద్ద రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి తగు చర్యలను చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఆర్‌డబి అధికారులు,సంభంధిత పోలీస్ అధికారులతో కలిసి ఆ ప్రదేశాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు.బృందావన్ బ్రిడ్జి టర్నింగ్ పాయింట్ వద్ద భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు ఇటీవల కాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నందున, అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ సూచించారు.కొత్తగూడెం నుండి ఖమ్మం వైపుగా,ఖమ్మం నుండి కొత్తగూడెం వైపుగా ప్రయాణించే వాహనదారులు ఇట్టి మూల మలుపు వద్ద తమ వాహనాల వేగాన్ని తగ్గించుకునే విధంగా చర్యలు చేపడతామని అక్కడ ఉన్న అధికారులు ఎస్పీ గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,ఆర్‌డబి ఈఈ నాగేశ్వరరావు,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,వన్టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రమాదేవి,ఉమ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే పరమావధి

## - జిజిహెచ్‌లో కంటి వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కొత్తగూడెం ఏప్రిల్ 16 /ప్రజా దర్బార్:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలన – ప్రగతి ప్రణాళిక' మరియు రోడ్ సేఫ్టీ వీక్' కార్యక్రమాల్లో భాగంగా కొత్తగూడెం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. శిబిరంలో రోగులకు అందుతున్న చికిత్సా విధానాలను, వైద్య పరీక్షల తీరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే సామాన్య ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలులిలి అందించడంలో ఎటువంటి జాప్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు, కళ్లద్దాలను వెంటనే పంపిణీ చేయాలని సూచించారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణంలోని తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్‌ను కలెక్టర్ సందర్శించారు. ల్యాబ్ సదుపాయాలు, పరీక్షల నిర్వహణ తీరు, అవసరమైన రసాయనాలు మరియు సామగ్రి లభ్యతపై ఆరా తీశారు.సిబ్బంది హాజరు పట్టికను, రిజిస్టర్లను తనిఖీ చేసి, విధుల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు పక్కాగా ఉండాలని, రోగులకు రిపోర్టులు సకాలంలో అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిలిడాక్టర్ తుకారాం రాథోడ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రతాప్, ఎన్.సి.డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ దినేష్ తదితర వైద్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలి - కలెక్టర్





**నల్లగొండ ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్)** ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ప్రిన్సిపల్స్ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ ఆదేశించారు.గురువారం ఆయన ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల పై విశ్లేషణతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేపట్టిన పనుల పురోగతి పై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఫలితాలు బాగున్నాయని,మరికొన్ని కళాశాలల్లో తక్కువగా ఉన్నాయని ,అలా కాకుండా జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు.కాగా ఈ సంవత్సరం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 62.81 శాతం సాధించి రాష్ట్రంలో 14వ స్థానంలో నిలువగా, రెండవ సంవత్సరం ఫలితాలలో 73.69 శాతాన్ని సాధించి 12వ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా నల్గొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 1000 మార్కులకు గాను, 974 మార్కులు సాధించిన ఎన్. రిషితను ,అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 481 మార్కులు సాధించిన ఎస్. చందనను,438 మార్కులు సాధించిన తుబా ఫర్వీన్ లను జిల్లా కలెక్టర్ శాలువా, పూల బొకేతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి పాల్గొన్నారు.

# అల్వాల్‌లో నకిలీ అఫిడవిట్లు తయారీ -- జిరాక్స్ షాప్‌పై పోలీసుల దాడి

**అల్వాల్, ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్):** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ అఫిడవిట్లు, ముందే నోటరీ సంతకాలు చేసిన పత్రాల అక్రమ విక్రయం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం అందిన ఫిర్యాదు మేరకు అల్వాల్ ఎస్ఐ కే. చంద్రశేఖర్ చర్యలు చేపట్టారు. గురువారం సాయంత్రం డ్యూటీలో ఉన్న ఎస్ఐకి, అల్వాల్‌లోని తెలుగు తల్లి విగ్రహం సమీపంలోని మీ సేవ కేంద్రం పక్కన ఉన్న శ్రీదేవి జిరాక్స్ అండ్ నోటరీ షాప్‌లో అనధికారికంగా అఫిడవిట్లు తయారు చేసి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పై అధికారులకు సమాచారం ఇచ్చి, జనరల్ డైరీలో నమోదు చేసి, ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో పోలీస్ సిబ్బందితో కలిసి షాప్‌పై దాడి చేశారు. దాడి సమయంలో అక్కడ పని చేస్తున్న ముంద్రాటి నాగేశ్ (25)ను అదుపులోకి తీసుకుని విచారించగా, షాప్ యజమాని దుండిగల్ రాజేశ్వర్ మరియు అతని కుమారుడు అఖిల్ కుమార్ ఆదేశాల మేరకు ముందే నోటరీ సంతకాలు చేసిన ఖాళీ అఫిడవిట్లు, వివిధ సర్టిఫికెట్ ఫార్మాట్లు ప్రజలకు డబ్బులు తీసుకుని విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు దుకాణంలో సోదాలు నిర్వహించి కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ, ఒబిసి అనగ్జర్ – బి , ఈ డబ్ల్యూ ఎస్, నాన్–క్రీమీ లేయర్ వంటి పలు అఫిడవిట్లకు సంబంధించిన ముందే నోటరీ సీల్, సంతకాలు ఉన్న ఖాళీ పత్రాలు, వివిధ పేర్లతో నింపిన అఫిడవిట్లు, గ్రీన్ పేపర్లు, అకౌంట్ రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పంచనామా నిర్వహించి, సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకుని, షాప్ యజమాని దుండిగల్ రాజేశ్వర్, అతని కుమారుడు అఖిల్ కుమార్, మరియు ఉద్యోగి ముంద్రాటి నాగేశ్‌పై చట్టపరమైన చర్యలకు పోలీసులు కేసు నమోదు చేశామని అల్వాల్ సీఐ ప్రశాంత్ వెల్లడించారు.

# భువనగిరిలో రోడ్డు భద్రత అవగాహన

## -'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలపై సూచనలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:** జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో భువనగిరి బస్టాండ్‌లో బుధవారం 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్,మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని,అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు .ప్రయాణికులు,ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచ్ల అధ్యక్షునిగా రాము నుంతల సర్పంచ్. శ్రీను నాయక

## - ప్రధాన కార్యదర్శిగా నేలపట్ల నరేందర్ రెడ్డి ఆకుతోటపల్లి సర్పంచ్ ఎన్నిక





**ఆమనగల్ ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా దర్బార**రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని సర్పంచుల సంఘం ఆమనగల్ లో ఎన్నికలు నిర్వహించడం జరిగినది ఎన్నికల్లో సర్పంచులు హాజరైనారు అనంతరం కార్యక్రమంలో ఏకగ్రీవంగా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా శ్రీను నాయక్. ప్రధాన కార్యదర్శిగా నేలపట్ల నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు అనంతరం ఉపాధ్యక్షులుగా కే మౌనిక మంగళపల్లి టీ జంగమ్మ శెట్టిపల్లి. మరియు కోశాధికారిగా జి సత్యం సింగంపల్లి కార్యదర్శిగా దార్ల వెంకటయ్య పోలేపల్లి సభ్యులుగా మంగ్లీ రాములు శంకర్ కొండ సర్పంచ్ వి రాజేశ్వరి మేడిగడ్డ టి ప్రశాంతి చిన్నంపల్లి శ్రీలత కోనపురం సత్య నాయక్ కొత్త కుంట కొప్పు యాదయ్య చింతలపల్లి సరిత సీతారాం నగర్ తండా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్నికైనారు కార్యక్రమంలో సర్పంచ్ అధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్లకు ఏ సమస్య వచ్చినాను ప్రభుత్వంతో మాట్లాడి ఐక్యమత్తంగా మా సమస్యలు పరిష్కరించుకునేలా పనిచేస్తానని నాలపట్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అందరు సర్పంచుల సామాన్యంతో అందర్నీ కలుపుకొని సర్పంచుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి నరేందర్ రెడ్డి తెలిపారు

# సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణకే ప్రజాపాలన



**ముత్తారం,ఏప్రిల్1(ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కొరకు అందిస్తున్న పథకాల అమలు పర్యవేక్షణకే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముత్తారం ఎంపీడీవో ఎం సురేష్ తెలిపారు.గురువారం రోజున మండల స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్ లో నిర్వహించారుముందుగా 'జ్యోతి ప్రజ్వలన' చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తర్వాత "జయ జయహే తెలంగాణ" గేయం ఆలాపించి ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు.ప్రజా పాలనా –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కు సంభందించి ముత్తారం మండలంనకు సంభందించిన వివిధ శాఖలలో చేపడుతున్న కార్యక్రమాల గురించి ఎంపీడీఓ సురేష్ వివరించారు.రాష్ట్రంలో రైతులకు సంబంధించి అమలవుతున్న రైతు భరోసా,సన్నరకం వడ్ల బోనస్ పొందుతున్న లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు.ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి పొందుతున్న వారి వివరాలు మహాలక్ష్మి రూ.500/–గ్యాస్ సిలిండర్ పొందుతున్న వారి వివరాలు సంభంధిత అధికారులు చదివి వినిపించారు.గృహజ్యోతి – 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న వారి వివరాలు.చేయూత పెన్షన్స్ కు సంభందించిన వివరాలు చదివి వినిపించారు.న్యూ రేషన్ కార్డ్స్,కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధి పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించడం జరిగింది.ాజు ా ఇందిరా మహిళా శక్తి – బ్యాంకు లింకేజీ,వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించడం జరిగింది.ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న కొత్త పథకాలకు సంభందించి ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీం,ఇంటర్ మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకాన్ని పొడిగించడం,దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారైజడ్ వెహికల్స్ పంపిణీ వంటి కొత్త పథకాల గురించి అవగాహనా కల్పించడం జరిగింది.అంగన్వాడీ సెంటర్ లకు సంభందించిన వివరాలు పోషకాహారానికి సంభందించిన,చిన్న పిల్లల ఆట వస్తువులకు సంభందించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. 1)ప్రీ స్కూల్ పూర్తి చేసుకున్న పిల్లలకు సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది. 2)గర్భవతులైన మహిళలకు సీమంతం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. 3)3సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు"అక్షరాభ్యాసం "నిర్వహించడం జరిగింది. 4)6 నెలలు పూర్తి చేసుకున్న శిశువులకు"అన్న ప్రాసన "కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 5)ప్రతీ అంగన్వాడీ సెంటర్ కు గ్యాస్ స్టవ్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి,ఎంఈఓ హరిప్రసాద ్,మండలం స్థాయి అధికారులు మండలము లోని సర్పంచులు,ఉప సర్పంచ్లు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**- రైతు సంఘాల డిమాండ్ - రైతులను ఆదుకోవాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో వినతి - పిండిప్రోలులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రత్యేక డిమాండ్**

**- ఎనిమిది వేల ఎకరాల మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధరపై ఆందోళన**

**- ప్రభుత్వ శాఖలకు వినతిపత్రాలు సమర్పించిన రైతు సంఘాలు, జేఏసీ నాయకులు**



**పాలేరు ఆర్సీ ఏప్రిల్ 16 ప్రజా దర్బార్ న్యూస్** తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు, జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జరిగిన మండల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో ఈ అంశంపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.సిపిఐఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ...మండలంలో సుమారు ఎనిమిది వేల ఎకరాలకు పైగా మొక్కజొన్న సాగు చేసినప్పటికీ, పంట కొనుగోలు చేయడానికి తగిన కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండలానికి ఒక్క కొనుగోలు కేంద్రం మాత్రమే ఉండటంతో రైతులు దూర ప్రాంతాలకు పంటను తరలించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నాలుగు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఐటీఐ కళాశాల పనులు ప్రారంభించాలి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి, ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్ కొత్త భవనాలు మంజూరు చేయాలని, పాతర్లపాడు పీహెచ్‌సీతో పాటు ఇతర ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయం ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు.పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జేఏసీ వినతి ఇదే సందర్భంగా పాలేరు నియోజకవర్గ జేఏసీ అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ...పిండిప్రోలు గ్రామంలో కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు



చేయాలని కోరుతూ మండల వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డికి వినతిపత్రం అందించారు. సుమారు 20 గ్రామాల రైతులు ఐకేపీ కేంద్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పంటను దూర ప్రాంతాలకు తరలించడం భారంగా మారిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షుడు తుళ్లూరు నాగేశ్వరరావు, నేరుసుల వెంకటేష్, కొమ్ము నాగేశ్వరరావు, సిపిఐఎం సర్పంచులు కామల్ల సువార్త, అరెంపుల వినోద, వీరభద్రం, దొండేటి నిర్మల్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉందాం... ప్రాణాలను కాపాడుకుందాం...

**- పిల్లల కదలికలపై నిఘా ఉంచాలి:చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న విజ్ఞప్తి**



**?చండూరు: ఏప్రిల్ 16( ప్రజా దర్బార్ )** వేసవి కాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చండూరు మండల మరియు మున్సిపల్ పరిధిలోని తల్లిదండ్రులు, ప్రజలు తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ఒక ప్రకటనలో కోరారు. ఎండల వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చిన్నపిల్లలు, విద్యార్థులు ఉత్సాహంతో సమీపంలోని బావులు, చెరువులు, కుంటలు మరియు కాలువల్లో ఈత కొట్టడానికి ఆసక్తి చూపుతారని, అయితే తగిన జాగ్రత్తలు లేకపోతే ఈ సరదా కాస్తా విషాదంగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.?ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బావుల్లో లోతు ఎక్కువగా ఉండటం, పూడిక లేదా పాచి పేరుకుపోయి ఉండటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ఈత వచ్చు కదా అనే ధీమాతో నీటిలోకి దిగడం ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. పాఠశాలలకు సెలవులు ఉన్న తరుణంలో పిల్లలు ఎవరికీ చెప్పకుండా సమూహాలుగా నీటి వనరుల వద్దకు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. కేవలం చల్లదనం కోసం చేసే ప్రయత్నం కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగల్చకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, తమ పిల్లలను ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయటకు పంపకుండా, ఇంటి వద్దే సురక్షితమైన వాతావరణంలో ఉండేలా చూసుకోవాలని ఆయన చండూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# దౌల్తాబాద్ మండల సభలో సంక్షేమ పథకాల ప్రగతి వెల్లడి



**దౌల్తాబాద్ ఏప్రిల్ 16(ప్రజా దర్బార్)**దౌల్తాబాద్ మండల స్థాయి సభ సమావేశం నోడల్ అధికారి లింగస్వామి, ఎంపీడీవో ఎండి అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల ప్రగతిని అధికారులు వివరించారు. రైతు భరోసా పథకం కింద మండలంలో 12,904 మంది రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా 435 ఇళ్లు మంజూరై, వివిధ దశల్లో నిర్మాణం కొనసాగుతోందని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం కింద 660 గృహాలకు 1,620 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయగా, రూ.5.40 లక్షల సబ్సిడీ అందినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 5,488 పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి 265, షాదీ ముబారక్ 18 కలిపి 283 లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరలు 8,532 మందికి పంపిణీ చేయగా, బ్యాంక్ లింకేజ్ ద్వారా 607 సంఘాలకు రుణాలు అందించారని తెలిపారు. ఖరీఫ్ బోనస్ కింద 567 మంది రైతులకు రూ.82,02,600 చెల్లించబడినట్లు వెల్లడించారు. కొత్త రేషన్ కార్డులు 1,303 మంజూరై, 2,379 మంది కొత్తగా నమోదు అయ్యారని తెలిపారు. విద్యుత్ శాఖలో 6,490 సర్వీసులు ఉండగా, 200 యూనిట్ల వరకు 154 సర్వీసులకు రూ.76,248 సబ్సిడీ అందినట్లు వివరించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక పథకాలపై ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచడం, స్థానిక సమస్యలను గుర్తించడం, అభివృద్ధి ప్రాధాన్యతలను నిర్ణయించడం ఈ ప్రణాళిక యొక్క ముఖ్య లక్ష్యాలని వివరించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నాల పంటలకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ రుణాలు, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రజలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా త్వరలో అమలు చేయనున్న పథకాల వివరాలు కూడా



వెల్లడించారు. అల్పాహారం పథకం, కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకం, వికలాంగ విద్యార్థులకు వాహనాల పంపిణీ, పంటల మార్పిడి విధానం, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ చంద్రశేఖర్ రావు,మండల విద్యాధికారి గజ్జల కనకరాజు,సిఐ లతీఫ్, పిఆర్ ఏఈ రామ్ కుమార్, ఇందుప్రియాల్ మెడికల్ ఆఫీసర్ ఆశ్లేష, ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజా తో పాటు వివిధ శాఖల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల ధర్నా

**-పీఆర్సీ అమలు,బకాయిల విడుదలకు డిమాండ్**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించనున్నట్లు టీజీఈజేఏసీ జిల్లా నాయకులు తెలిపారు.ఈ మేరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని,రూ.13 వేల కోట్ల బిల్లులను విడుదల చేయాలని,ఈహెచ్ఎస్ అమలు చేయడంతో పాటు సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల,డివిజన్,జిల్లా స్థాయిలో భోజన విరామ సమయంలో జరిగే ధర్నాలో ఉద్యోగులు ,గెజిటెడ్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ప్రతిభ చూపిన క్షేత్ర సహాయకులకు సన్మానం

**-సాంకేతిక వినియోగంతో పారదర్శకత పెంపు**

**- అదనపు కలెక్టర్ ప్రశంసలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 16:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో విశేష ప్రతిభ కనబర్చిన క్షేత్ర సహాయకులను గురువారం డీఆర్‌డీఏ కార్యా లయంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో పనివారి సమీకరణతో పాటు ఎన్ ఎమ్ఎమ్ఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసి పారదర్శకతను పెంచిన ఫీల్డ్ అసిస్టెంట్ లు అగ్రగాములుగా నిలిచారు.ఈ సందర్భంగా నారాయణపూం ్,తుర్కపల్లి,గుండాల ,రాజపేట,చౌటుప్పల్,ఆలేరు,భువనగిరి మండలాలకు చెందిన పలువురికి రూ.1000 నగదు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ గ్రామీణ



అభివృద్ధికి తోడ్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు.అనంతరం డీఆర్‌డీఓ నాగిరెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది పథకం విజయానికి కీలకమని అన్నారు.కార్యక్రమంలో అధికారులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి




**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక, ఏప్రిల్ 16, ప్రజాదర్బార్:** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లోని జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లక్ష్యం ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ప్రయోజనం చేరేలా చేయడమేనని అన్నారు. అయితే, పథకాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల కొంతమంది అధికారులు సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు తమ శాఖల పరిధిలో ఉన్న పథకాలపై పూర్తిగా అవగాహన పెంపొందించుకుని, వాటిని ప్రజలకు చేరువ చేయడంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులను అడిగి ఆయా శాఖల్లో అమలవుతున్న పథకాల అమలు పరిస్థితులు, లబ్ధిదారుల వివరాలు, ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, విద్యుత్, వ్యవసాయం, సంక్షేమ శాఖల పనితీరును సమీక్షిస్తూ, ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ పథకాలను ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేసే బాధ్యత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులపై కూడా ఉందని అన్నారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని, అందుకు ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. అనంతరం అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు.

# కో ఆప్షన్ పదవులకు నోటిఫికేషన్

**చిట్యాల ఏప్రిల్ 16 (ప్రజాదర్బార్)**చిట్యాల మున్సిపాలిటీలో కో ఆప్షన్ పదవులకు మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ నోటిఫికేషన్ ను జారీ చేశారు. అర్హత కలిగి ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను జతపరిచి ఈనెల 22న సాయంత్రం 5 గంటలలోపు పురపాలక సంఘం కార్యాలయం లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మున్సిపల్ కౌన్సిల్ ఓటరు జాబితాలో నమోదై ఉండి, కనీసం 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. అదనంగా, మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ లేదా వార్డు సభ్యుడిగా కనీసం ఐదు సంవత్సరాల అనుభవం ఉండాలనీ లేదా సంబంధిత రెవెన్యూ మండలంలోని గ్రామపంచాయతీ లో సర్పంచ్, ఉప




సర్పంచ్ లేదా వార్డు సభ్యుడిగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.మొత్తం నాలుగు స్థానాలలో ఇద్దరు మహిళలకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు



**గద్వాల ఏప్రిల్16 ప్రజాదర్బార్:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాసరావు ఆదేశానుసారం గద్వాల రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజు గద్వాల ప్రాంత ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ తరపున ఈ నెల 13 నుంచి 18 వరకు రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రజలకు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నాలుగవ రోజున ఆటో డ్రైవర్లకు దగ్గరుండి కంటి పరీక్షలు చేయించడం జరిగిందని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు రహదారి భద్రత వారోత్సవాలను తప్పక పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు




Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com